


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 170, పేజీలు - 08

ఆదివారం, నవంబర్ 30, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా ఓకే

**- బ్రేక్ ఫాస్ట్ భేటీలో సిద్ధరామయ్య, శివకుమార్ నిర్ణయం**



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** కర్ణాటక కాంగ్రెస్‌లో రాజకీయ ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కాంగ్రెస్ ప్రెసిడెంట్ మలికార్జున్ ఖర్గే, ఏపీసీసీ అధ్యక్షుడు డీకేఎస్ శివకుమార్ మధ్య శనివారం ఉదయం జరిగిన బ్రేక్‌ఫాస్ట్ సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి పదవి కేటాయింపు, పార్టీ అంతర్గత వివాదాలు, రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం

2లో..

# పెట్టుబడులు పెట్టండి..

# ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి

**- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కి ఆహ్వానం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలపెట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రరాజధాని హైదరాబాద్ వేదికగా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. 'తరలిరండి – ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి' అన్న నినాదంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచంలో పేరొందిన ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ రంగ నిపుణులు హాజరుకానున్నారు. దేశ విదేశాలకు చెందిన దాదాపు 3 వేల మంది ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది.




డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ లో జరగనున్న ఈ సదస్సు నిర్వహణకు

2లో..

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

**- పోలీసులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని, సస్పెన్షన్ వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సిబ్బందిని గట్టిగా హెచ్చరించారు. పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే సమాజంలో అసాంఘిక శక్తులు అదుపులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కమిషనరేట్‌లో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులను పక్కన పెట్టడం లేదా నేర తీవ్రతను తగ్గించి చూపడం వంటివి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. నగరంలో జరిగే కీలకమైన కేసుల దర్యాప్తును పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఒక 'సెంట్రల్

2లో..

# మూడు జోన్లుగా ఏపీ సమగ్రాభివృద్ధి

## - చంద్రబాబు కీలక నిర్ణయం


అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. శనివారం అమరావతిలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అమరావతి రాజధాని రైతుల సమస్యల పరిష్కారం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, అవినీతి నిర్మూలన వంటి కీలక అంశాలపై వివరాలను సీఎం పంచుకున్నారు.

### మూడు ప్రాంతాల అభివృద్ధికి మూడు ప్రత్యేక జోన్లు

మూడు ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా పనిచేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తాము. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మూడు ప్రాంతాలు ఏవి, జోన్ల వివరాలు ఇంకా పూర్తిగా ప్రకటించలేదు. ఉత్తరాంధ్ర, కోస్తా , రాయలసీమ ప్రాంతాలకు జోన్లను ఏర్పాటు చేయవచ్చు. ఈ జోన్ల ద్వారా మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, వ్యవసాయం, టూరిజం వంటి రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### అమరావతి రైతులతో గ్యాప్ నిజమే - మాట్లాడి కవర్ చేశాను

రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ ఉన్న మాట నిజమేనన్నారు. నాతో సమావేశం తర్వాత రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది.. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూసమీకరణ ఉపయోగాలను రైతులకు




వివరించా.. అమరావతి మున్సిపాలిటీగా మిగిలిపోకూడదన్నారు. అమరావతి మహానగరంగా మారితే వచ్చే ఫలితాలు రైతులు అర్ధం

2లో..

రెండో విడత అమరావతి

# భూసేకరణ

**- చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్

2లో..

ముగిసిన మొదటి విడత

# నామినేషన్లు

**- 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు తాజాగా ముగిసింది. రెండోరోజు సర్పంచ్ స్థానాలకు 4,901 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అలాగే రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9,643 నామినేషన్ల దాఖలు అయ్యాయి. ఇక రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8,198 నామినేషన్లు, 11,502 వార్డు




మెంబర్ నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇక నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీ తుది గడువుగా ఉంది. తెలంగాణలో మొదటి

2లో..


రీజినల్ రింగు రోడ్డుపై

# కేంద్రం అనూహ్య నిర్ణయం

**- 8 వరుసలుగా నిర్మాణానికి నో**

**- రెండు వరుసలు తగ్గించడంతో భారీగా తగ్గిన వ్యయం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రీజినల్ రింగు రోడ్డు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఓఆర్ఆర్ తరహాలో దీన్ని కూడా 8 వరుసలతో నిర్మించాలని నిర్ణయించడమే కాక, దీనిపై కసరత్తు చేయగా కేంద్రం దీనికి ఆమోదం తెలపలేదు. దాంతో, ఆర్ఆర్ఆర్



నిర్మాణాన్ని ఇప్పుడు ఆరు వరుసలకే పరిమితం చేశారు. మరో 20 ఏళ్లకు పైనే అంటే 2047 వరకు పెరిగే ట్రాఫిక్ రద్దీకి ఈ ఆరు వరుసలు సరిపోతాయని కేంద్ర ఉపరితల రవాణాశాఖ ఆధ్వర్యంలోని పీఏటీఎస్సీ స్పష్టం చేసింది. ఆమేరకు అవసరం అయ్యే బడ్జెట్‌నే ఆమోదించాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సంబంధించి 6 వరుసల

2లో..

హైదరాబాద్‌లో

# భారీ సైబర్ మోసం

**- మోనికా పేరుతో వైద్యుడిపై వల**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సైబర్ నేరగాళ్లు ఓ వైద్యుణ్ని మోసం చేసి 14 కోట్లను స్వాహా చేశారు. అమ్మాయి పేరుతో చాట్ చేసి ట్రేడింగ్ చేస్తూ నిలువునా ముంచేశారు. చివరకు తాను మోసపోయినట్టు ఆలస్యంగా గ్రహించిన ఆ డాక్టర్ పోలీసులను సంప్రదించి వివరాలు అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఫోన్ నెంబర్లు, ఇతర సాక్ష్యాలు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

2లో..

# వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్

**- అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ భేటీ**



అమరావతి (ప్రశ్న న్యూస్) రాజధాని అమరావతి రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తొలిసారి సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. ఈ భేటీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్లాట్ల కేటాయింపులో సమస్యలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్ల పునరుద్ధరణ వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశం అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజధాని పరిధిలో 1286 ప్లాట్లకు వీధిపోటు సమస్యలు ఉన్నాయని, మరో 156 మంది రైతులు వాస్తుపరమైన కారణాలతో అసంతృప్తిగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిలిచిపోయిన హెల్త్

2లో..

## ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ

**- ఐ-బొమ్మ, బప్పం పేర్లు రివీల్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన




పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం

2లో..

## 3 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం

**- విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టాలన్న భట్టి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని అన్నారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సీఎం, కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి

2లో..

విద్యుత్ శాఖపై తెలంగాణ మంత్రులకే

# అవగాహన లేదు

**- లెక్కలు బయటపెట్టిన హరీష్ రావు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మంత్రులకు విద్యుత్ రంగంపై అవగాహనా లేదని, వాళ్లు పలు సందర్భాలలో విడుదల చేస్తున్న లెక్కలకు అసలు పొంతన ఉండటం లేదని తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2లో..

## అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా ఓకే

వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశం కాంగ్రెస్‌లో డీకేఎస్ , సిద్దరామయ్య మధ్య ఏర్పడిన రాజకీయ అశాంతిని తగ్గించడానికి జరిగింది. హైకమాండ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ తర్వాత అందరూ సమైక్యంగా ఉన్నట్లుగా సంకేతాలు పంపించారు. కర్ణాటకలో మే 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ డీకే శివకుమార్ సీఎం పదవి రాలేదు. సిద్దరామయ్యను ముఖ్యమంత్రిగా చేస్తూ, డీకేఎస్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారు. రెండున్నరేళ్ల ఫార్ములాను హామీ ఇచ్చారని ప్రచారం జరిగింది. ఇప్పుడు రెండున్నరేళ్లు పూర్తి కావడతో డీకేఎస్ అనుచరులు పదవి మార్పుకు డిమాండ్ చేస్తూ ఢిల్లీ వెళ్లారు. ఆ వివాదం రాను రాను పెద్దది అయింది. చివరికి కాంగ్రెస్ హైకమాండ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశం ఉదయం 9 గంటలకు మలికార్జున్ ఖర్గే నివాసంలో బ్రేక్ ఫాస్ట్ సమావేశం ప్రారంభమైంది. దాదాపు ఒక గంట సేపు జరిగిన చర్చల్లో ముఖ్యమంత్రి పదవి మార్పు అవకాశాలు, రాష్ట్రంలో ప్రభుత్వ స్థిరత్వం, రాబోయే స్థానిక ఎన్నికలు వంటివి చర్చనీయాంశాలుగా నిలిచాయి. శివకుమార్ పార్టీ ఐక్యతకు తనవంతు కృషి చేస్తాను అని చెప్పగా, సిద్దరామయ్య ప్రభుత్వాన్ని స్థిరంగా నడిపిస్తానని హామీ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. డీకేఎస్ శివకుమార్ పదవి మార్పు డిమాండ్‌ను మొదటిసారి అధికారికంగా చర్చించారు. అయితే, హైకమాండ్ ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు అసాధ్యం అని సూచించినట్లుగా తెలుస్తోంది. రెండు వర్గాల మధ్య టెన్షన్‌లను తగ్గించేందుకు కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. డీకేఎస్ అనుచరులు మంత్రి పదవులు, జిల్లా అధ్యక్షత పదవుల్ని డిమాండ్ చేశారు. 2028 ఎన్నికలకు ముందు పార్టీని బలోపేతం చేయాలని, బీజేపీ వ్యూహాలకు కౌంటర్ ఇవ్వాలని చర్చించారు. మలికార్జున్ ఖర్గే సానుకూల చర్చలు జరిగాయని.. పార్టీ ఐక్యంగా ఉంటుందన్నారు. పార్టీ కోసం ఏమైనా చేస్తానని ముఖ్యమంత్రిని సపోర్ట్ చేస్తాననని శివకుమార్ తెలిపారు. ఈ సమావేశానికి బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కాంగ్రెస్‌లో అంతర్గత యుద్ధం. బ్రేక్‌ఫాస్ట్‌తో సమస్యలు పరిష్కారం కాదని ఎద్దేవా చేశారు. ఈ సమావేశం కర్ణాటక కాంగ్రెస్‌కు తాత్కాలిక ఊరట ఇచ్చినా, ముఖ్యమంత్రి పదవి వివాదం పూర్తిగా పరిష్కారం కాలేదన్న అభిప్రాయానికి వస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 135 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా, డీకేఎస్ వర్గం 40 మంది, సిద్దరామయ్య వర్గం 60 మంది ఉన్నారు.

## పెట్టుబడులు పెట్టండి.. ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి

భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అతిరథ మహారథులు

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్, ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈఓలు సదస్సుకు హాజరవుతున్నట్టు ప్రభుత్వం అంచనా వేస్తోంది. యూఏఈ రాజవంశానికి చెందిన, ఎమిరేట్స్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్స్ డైరెక్టర్ షేక్ తారిక్ బిన్ ఫైజల్ అల్ ఖసిమి, రస్ అల్ ఖైమా ప్రతినిధులు, డుయిష్ బోర్సే గ్రూప్ హెడ్ లుడ్విగ్ హింజెల్మన్, ఎన్రిషన్ వ్యవస్థాపక భాగస్వామి విన్సన్ , మాండయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సీఈఓ బెన్నెట్ నియో తో పాటు పలు టెక్ కంపెనీల సీఈవోలు, పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ సదస్సులో పాల్గొనడానికి ఇప్పటికే సంసిద్ధతను తెలియజేశారు.

### పెట్టుబడులకు గమ్య స్థానం తెలంగాణ

'2047 నాటికి వికసిత్ భారత్ – జాతీయ వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం తయారు చేసింది. ఆర్థిక వృద్ధి, అన్ని రంగాల ప్రగతి, సంక్షేమం, సాధికారత, సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. ఈ లక్ష్యాలను ప్రభుత్వం సంకల్పాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025ను నిర్వహిస్తున్నాం. తప్పకుండా తరలిరండి..' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరిట సందేశంతో ఆహ్వాన లేఖలు పంపించారు. తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించడం, పెట్టుబడులకు గమ్యస్థానంగా రూపొందిన ఇక్కడి వాతావరణం, విధానాలు, స్పష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర అభివృద్ధి సాధన అంశాలను ఈ వేదికగా చాటి చెప్పాలని ప్రభుత్వం సంకల్పించింది.

### లయోనెల్ మెస్సీ..

రెండు రోజుల పాటు జరిగే సదస్సులో డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత ఈనెల 13న ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం, గ్రెటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లయనెల్ మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన పాల్గొనే వేడుకలోనే ప్రత్యేక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహిస్తారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ఇది ప్రత్యేక ఆకర్షణగా, ముగింపు ఘట్టంగా నిలువనుంది.బి

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

ఇన్వెస్టిగేషన్ టీమ్' ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపాలని సూచించారు. సైబర్ క్రైమ్, మహిళల భద్రత, వీధి నేరాలు, ఆహార కల్తీ వంటి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో పలువురు అడిషనల్ సీపీలు, డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## మూడు జోన్లుగా ఏపీ సమగ్రాభివృద్ధి

చేసుకున్నారని సీఎం తెలిపారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతుంది రాజధాని అభివృద్ధి ఇక అనస్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తిచేసే దిశగా కృషిచేస్తున్నామన్నారు. సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానన్నారు.

### పుష్కరాల నాటికి పోలవరం పూర్తి

అమరావతి భూముల సమస్యలకు సంబంధించి క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించామని సీఎం చెప్పారు. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది అని తెలిపారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం అని సీఎం ప్రకటించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, దీని ద్వారా ఉత్తరాంధ్ర, దక్షిణాంధ్ర ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చెప్పారు. మునుపటి ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మూడు ప్రత్యేక జోన్లు అంటే గతంలో మాదిరిగా ప్రత్యేక డెవలప్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేస్తారని భావిస్తున్నారు. వాటి ద్వారా సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంది.

## రెండో విడత అమరావతి భూసేకరణ

మాఫియాను తలపిస్తోందని ఆరోపించారు. "మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె కావాలా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. తొలి విడతలో ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాల్లో అభివృద్ధి జరిగిపోయిందని చంద్రబాబు భ్రమల్లో ఉన్నారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా, ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

## విద్యుత్ శాఖపై తెలంగాణ మంత్రులకే అవగాహన లేదు

విమర్శించారు. లెక్కలతో సహా మంత్రుల వ్యవహారాన్ని బహిర్గతం చేస్తూ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### హరీష్ రావు చేసిన పోస్టులో పేర్కొన్న అంశాలివే..

విద్యుత్ పై అసెంబ్లీ సాక్షిగా మీరు (భట్టి విక్రమార్క) విడుదల చేసిన స్టేట్ పవర్ సెక్టార్ శ్వేతపత్రం, ఇటీవల విడుదల చేసిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ–2025, ఈరోజు మీరు పీపీటీలో ప్రదర్శించిన చెప్పిన విద్యుత్ గణాంకాలు ఒక దానికి మరొకటి పొంతన లేకుండా ఉన్నాయనే కనీస అవగాహన మీకుందా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను హరీష్ రావు ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా, విద్యుత్ మంత్రిగా రెండేళ్లు పూర్తయినప్పటికీ మీ శాఖలోని విషయాలపై మీకు ఏమాత్రం అవగాహన లేకున్నప్పటికీ ఇతరులను అన్ ఫిట్ ఫర్ పాలిటిక్స్ అని కామెంట్ చేయడం మీకు తగునా? అని నిలదీశారు. మీ అధికారులు ఒక్కో సారి, ఒక్కో లెక్కలతో.. మీ చేతుల మీదుగానే ఆవిష్కపరింప చేస్తున్నారంటే మీ శాఖపై మీకు కనీస అవగాహన కూడా లేదన్నది స్పష్టం. ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ, పాలసీలపై ఉండి ఉంటే.. ఈ పొరపాట్లు జరగవు కదా. మీరు ఒక్కో సందర్భంలో ఒక్కో రకంగా లెక్కలు చెబుతున్నారన్న విషయం కూడా మీకు తెలియదు. మీరు రెండు సంవత్సరాలుగా విడుదల చేసినవి ఏమిటో, ఇప్పుడు చెబుతున్నవి ఏమిటో అందులో కొన్ని మచ్చుకు వివరిస్తున్నాను. 1. మీ శ్వేతపత్రం పేజీ నెం.7లో 01–12–2023 నాటికి సోలార్ కెపాసిటీ 6123 మెగావాట్లు అని చెప్పారు. మొత్తం కాంట్రాక్టెడ్ కెపాసిటీ 19,475 అని చెప్పారు. 11–01–2025 నాడు మీరు విడుదల చేసిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీ నెం.8లో కరెంట్ ఇన్స్టాల్డ్ కెపాసిటీ 5,415 మెగావాట్లు అన్నరు. అప్ కమిగ్ 2,474 అన్నరు. మొత్తం 7,889 మెగావాట్లు అన్నరు. 2023లో 6123 మెగావాట్లు ఉంటే, 2025 నాటికి 5,415 మెగావాట్లు ఎట్ల అయ్యింది? పెరుగుతుందా? తగ్గుతుందా?. ఈరోజు మీరు ప్రదర్శించిన పీపీటీలో ఏం లెక్క చెప్పారో మీకు తెలుసా? గతంలో ప్రకటించిన పాలసీ, శ్వేతపత్రంతో పోల్చి చూసుకున్నారా? 2. మీ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీ నెం.8లో తెలంగాణ కరెంట్ కాంట్రాక్టెడ్ కెపాసిటీ 26,212 మెగావాట్లు అన్నారు. అదే పాలసీ పేజీ నెంబర్ 10లో 2029–30 నాటికి 49,104 మెగావాట్లు అన్నరు. 2034–35కు 66,694 మెగావాట్లు అన్నరు. అంటే మీరు పెట్టుకున్న లక్ష్యంలో 2029–30 నాటికి 1729 (15,893–14,164) మెగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నరు. మొన్న మీరిచ్చిన క్యాబినెట్ నోట్ ప్రకారం, 2,400 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. మీరే ఇచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని ఎందుకు తుంగలో తొక్కారు? ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం, 1600 మెగావాట్ల ఎన్టీపీసీ పవర్ అందుబాటులో ఉండగా, ఎన్టీపీసీతో ఒప్పందం చేసుకోకుండా ఎందుకు హడావుడిగా 2400 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్స్ నిర్మాణానికి వెళ్తున్నారు?. ఎందుకంటే ఇది 50వేల కోట్ల బడా స్కాం కాబట్టి. 2025 ఎనర్జీ పాలసీ కాపీ 10వ పేజీలో 2034–35 వరకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి 16,966 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నరు.

మరి ఈరోజు మాత్రం 5000–6000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ లోటు ఉండబోతున్నదని ఎట్లా అన్నారు?. నేటికి 14,164 మెగావాట్ల థర్మల్ విద్యుత్ అందుబాటులో ఉందని మీ పాలసీలోనే చెప్పారు, 2034–35కు 16,966 మెగావాట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. అంటే మీ లెక్క ప్రకారం లోటు 2802 మెగావాట్ల లోటు ఉండాలె. కానీ ఈరోజు మాత్రం 5000–6000 మెగావాట్ల లోటు ఉన్నది అంటున్నరు. ఇదంతా ఎట్లా సాధ్యం భట్టి గారూ..? మీ పాలసీ తప్పా? ఈరోజు ప్రదర్శించిన పీపీటీ తప్పా?

3. మీరే సంతకం పెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 పేజీ నెంబర్ 3 ప్రకారం, 2030 నాటికి 20వేల మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ తీసుకొస్తున్నాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో మీరు సాధించవలసింది సుమారు 13,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ఉండగా, ఎందుకు థర్మల్ ప్లాంట్లంటూ ముందుకు వెళ్తున్నారు? ఆగమేఘాల మీద క్యాబినెట్ ఎందుకు నిర్ణయం తీసుకున్నది? మొత్తం 2400 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణం కోసం చేసే 50వేల కోట్ల ఖర్చులో 30–40శాతం కమీషన్ పొందడానికే కాదా? అధికారులు ఏదో రాసి దాన్ని గుడ్డిగా చదివినట్లున్నారు. మీరు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన శ్వేతపత్రం పేజీ నెం.11లో ఏముందో మంత్రి శ్రీధర్ బాబు ఒక్క సారి చూసుకోండి. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు కోల్ ట్రాన్స్ పోర్టుకు ఏడాదికి రూ. 803 కోట్లు కావాలని శ్వేతపత్రంలో పెట్టింది మీరే కదా? క్యాబినెట్ మంత్రిగా ఉండి నేడు 1600 కోట్లు ఖర్చు అవుతుందని ఎట్ల మాట్లాడుతారు? అని హరీష్ రావు ప్రశ్నించారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును తప్పు పట్టిన నాటి కాంగ్రెస్ నాయకులకు, క్యాబినెట్ లో చర్చించి మక్తల్ వద్ద థర్మల్ ప్లాంటు ఏర్పాటు చేస్తామన్న ప్రకటన చేసింది మీరు కాదా?. నాడు యాదాద్రి తప్పు అయితే, నేడు మక్తల్ ఒప్పు అవుతుందా? మక్తల్ లో పెట్టబోయేది థర్మలా, సోలారా, విండా అనేది చర్చిస్తున్నామని నేడు భట్టి గారు చెప్పడం హాస్యాస్పదం. మక్తల్ వద్ద 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని స్వయంగా మంత్రులే చెప్పింది అబద్ధమా? నేడు భట్టి విక్రమార్క చెబుతున్నది అబద్ధమా? ఏది అబద్ధం ఏది నిజం.

### కాంగ్రెస్ మంత్రులు ఎంత వింతగా మాట్లాడుతారు అనడానికి మరో ఉదాహరణ..

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు ఒక్క మెగావాట్ కు 8.64 కోట్లు ఖర్చు అయ్యిందని, ఎన్టీపీసీ రామగుండంలో 7.63 కోట్లు ఖర్చు అయ్యిందని శ్వేతపత్రం పేజీ నెంబర్ 11లో చెప్పారు. ఎన్టీపీసీ ఫేజ్ 2, 2023 డిసెంబర్ 1 నాటికి 3x800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఇంకా మొదలు పెట్టలేదని శ్వేతపత్రంలో నాడు మీరే ప్రకటించారన్న విషయం మీకు తెలుసా? అది క్లియర్ గా ప్రకటించి బిఆర్ఎస్ మీద ఎందుకు నెపం నెడుతున్నారు? రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసాక 800 మెగావాట్లకు మీరు అగ్రిమెంట్ చేసుకొని, మిగతా 1600 మెగావాట్లు అక్కర్లేదని చెప్పింది నిజమా? అబద్ధమా?. మీరు ఏర్పాటు చేసే రామగుండం పవర్ ప్లాంటు పర్ మెగావాట్ 14కోట్లు ఖర్చు అవుతుందని క్యాబినెట్ ప్రెస్ బ్రీఫింగ్ లోనే చెప్పారు. కానీ ఎన్టీపీసీ 12.3 కోట్లు. పర్ మెగావాట్ కు దాదాపు 2 కోట్లు ఎందుకు వచ్చింది అనే విషయం చెప్పకుండా ఇంకా డీపీఆర్ కాలేదని బుకాయిస్తున్నరు. మహిళా సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు అప్పగిస్తాన్న ప్రకటనలు ఎక్కడి దాకా వచ్చిందని మొన్న నేను ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా దాటవేసి, ప్రతిపక్షాల మీద బురద చల్లడానికి ఉపయోగించుకున్నారు.బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని, ప్రతిపక్ష నాయకులపై దురుసుగా మాట్లాడే పద్ధతిని మార్చుకోవాలని' హరీష్ రావు హితవు పలికారు.

## రీజినల్ రింగు రోడ్డుపై కేంద్రం అనూహ్య నిర్ణయం

రోడ్డును మాత్రమే నిర్మించేందుకు వీలుగా అధికారులు డిజైన్లు సిద్ధం చేశారు. మరికొన్ని రోజుల్లో జరిగే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని పీపీపీఏసీ(పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ అప్రైజల్ కమిటీ) ఆ మేరకు బడ్జెట్‌ని ఆమోదించనుంది. రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం 162.46 కి.మీ. పొడవైన రహదారి నిర్మాణం కోసం రూ.18,600 కోట్లు ఖర్చవుతాయని ఎన్‌హెచ్ఏఐ అంచనా వేసింది. ఇప్పుడు 6 వరుసలకే కేంద్ర ఆమోదం తెలపడంతో ఈ నిర్మాణ వ్యయం మరింత తగ్గనుంది. ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణానికే రూ.9 వేల కోట్లకు పైగా ఖర్చవుతుందని లెక్కలేసిన నేపథ్యంలో, 2 వరుసల రోడ్డును తగ్గిస్తే కిలోమీటరుకు రూ.15 కోట్లకు పైగా ఆదా అవుతుందని తేల్చింది. ఈ మేరకు అధికారులు చేసిన తాజా అంచనా ప్రకారం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్ కోసం సివిల్ కాస్ట్ రూ.7,300 కోట్లు అవుతోంది. దీంతో రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణతో కలిపి మొత్తం 16 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేసున్నారు. కేంద్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం భారత్ మాల పరియోజనకు బదులు విజన్ 2047 ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. 2047 నాటికి చేపట్టాల్సిన ప్రాజెక్టులను ఇందులో చేర్చింది. 2047 నాటికి పెరిగే జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని వీటి నిర్మాణం చేపడుతోంది. ఆర్ఆర్ఆర్‌ను కూడా అందులో భాగంగానే చేపడుతున్నారు.

### ఒకేసారి ఆరు వరుసల నిర్మాణం

వచ్చే ఏడాది మే నెలలో రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యే అవకాశముంది. అప్పుడు ఒకేసారి 6 వరుసల రోడ్డును పూర్తి చేస్తారు.అంటే మొత్తం రోడ్డు ఒకే దఫాలో సిద్ధం కానుంది. ఉత్తర భాగంలో 11 ఇంటర్ చేంజ్ స్ట్రక్చర్లుంటాయి. ఇతర రోడ్లను క్రాస్ చేసే చోట వీటిని నిర్మిస్తారు. అలానే మూడు నదుల మీద 3 భారీ వంతెనలు, 105 మీడియం బ్రిడ్జిలు, 85 కల్వర్టులుంటాయి. వీటన్నింటిని ఒకేసారి 6 వరుసల రోడ్డుకు సరిపడా నిర్మిస్తారు. 2047 నాటికి పెరిగే వాహనాల రద్దీ, ట్రాఫిక్‌ను ఆరు వరుసల రోడ్డు తట్టుకుంటుందని నిర్ధారించిన కేంద్ర ప్రభుత్వం అంతవరకే అనుమతి ఇచ్చింది. కానీ, భవిష్యత్తులో అనూహ్యంగా ట్రాఫిక్ పెరిగి ఆరు వరుసల రోడ్డు ఇరుకుగా మారితే అదనంగా రెండు వరుసలు నిర్మించి ఎనిమిది లేన్లకు పెంచుతారు. ఇందుకోసం సెంట్రల్ మీడియన్‌ను తగ్గించి ఆ స్థలాన్ని వినియోగిస్తారు. ప్రస్తుతం ఆరు వరుసలకే కుదించటం వల్ల మిగిలిన స్థలంలో స్ట్రీట్ లైట్లు, వర్షం నీటి కోసం డ్రెయిన్లు, మొక్కల పెంపకం కోసం వినియోగించనున్నారు.

## వీధిపోటు,వాస్తు సమస్యలకు చెక్

కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లంక భూముల సమస్యలను మిగతా భూముల నుంచి వేరు చేసి, కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ జరీబు–నాన్ జరీబు, గ్రామకంఠం భూముల సమస్యలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. వచ్చే కేబినెట్‌లోనే అసైన్డ్, లంక భూముల సమస్యలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్లు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతి రెండు వారాలకు ఒకసారి వారితో సమావేశమవుతామని త్రిసభ్య కమిటీ ప్రకటించింది.

## ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ

అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది. పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ–బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు. ఐ–బొమ్మ రవి రెండో విడత కస్టడీ శనివారంతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

## 3 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం

పెట్టుబడులు రావాలని, రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని వెల్లడించారు. ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని, పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని వివరించారు.

### ఏటా 10 శాతం పవర్ గ్రోత్

2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని, ఎనర్జీ వినియోగంలో భారత్ ఆరో స్థానంలో ఉందని గుర్తు చేశారు. 2014లో పవర్ డిమాండ్‌లో 6,755 మెగావాట్లు ఉండేదన్న ఆయన 2025లో 18,138 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు. 2034 నాటికి 39,229 మెగావాట్లకు పెరుగుతుందని, 2025 నుంచి ప్రతి ఏటా 8.50 శాతం పెరుగుతుందని, 2047 నాటికి ప్రతి ఏటా 10 శాతం పవర్ గ్రోత్ అవసరం ఉంటుందని పేర్కొన్నారు.

### హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోంది

విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోందని, 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని అన్నారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగాలని సూచించారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 24,760 మెగావాట్లని, విద్యుత్ స్టోరేజ్‌పై ఇప్పటి వరకు ఎలాంటి ప్రణాళికలు చేయలేదని, అవసరాలకు తగ్గట్టుగా ఎనర్జీ స్టోరేజ్‌కు ప్రణాళిక లేదని వివరించారు.

### విద్యుత్ ఉత్పత్తిపై భారం

విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్, పంప్‌డ్ స్టోరేజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్‌డ్ స్టోరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని తెలిపారు. పంప్‌డ్ స్టోరేజ్‌కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని, ఏపీలో ఒక్క ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రాష్ట్రానికి కావాల్సిన వాటర్, ఎనర్జీ పుష్కలంగా ఉన్నాయని, ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ముందుకెళ్తోందని తెలిపారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ వద్ద ఎక్కడా బొగ్గు గనులు లేవని, వందల కిలోమీటర్ల నుంచి బొగ్గు తీసుకురావాల్సి వస్తోందని, విద్యుత్ ఉత్పత్తిపై భారం పడుతోందని అన్నారు. ప్రభుత్వం బొగ్గు గనుల వద్దనే థర్మల్ ప్రాజెక్ట్‌ను నిర్మించాలని చూస్తుందని, ఎన్టీపీసీ, జెన్‌కో ఎవరు తక్కువ ధరకు నిర్మిస్తే వారికే ఇస్తామని, గత ప్రభుత్వం మాదిరిగానే కొనసాగుతుందని అనుకుంటున్నారని, అది తప్పని వివరించారు.

## హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం

పోలీసులు ఎన్ని రకాలుగా అవగాహన కల్పిస్తున్నా, ఎంతలా హెచ్చరికలు చేస్తున్నా, ప్రజలు ఎంత అప్రమత్తంగా ఉంటున్నా సరే సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఏదో రూపంలో ప్రజలను మాయ చేసి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఇలాంటి కేసు ఒకటి హైదరాబాద్‌లో వెలులోకి వచ్చింది. సోషల్ మీడియాలో ఏర్పడిన పరిచయం ఆ డాక్టర్‌కు 14 కోట్లు పోయేలా చేసింది. ట్రేడింగ్ పేరుతో ముందుగా లాభాలు చూపించి ఓ దశ దాటిన తర్వాత నిలువునా ముంచేశారు. ఈ మధ్య కాలంలో స్టాక్ మార్కెట్లు, ఇతర ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఏఐ టెక్నాలజీ పెరగడంతో దాని ఆధారంగానే ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పుడు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్‌ను కూడా ఇలానే మోసం చేశారు.

సోషల్ మీడియాలో ఆయనకు మొదట ఓ రిక్వస్ట్ వచ్చింది. అందులో మోనిక పేరుతో రిక్వస్ట్ వచ్చింది. అందులో అందమైన యువతి ఫొటో ఉంది. రిక్వస్ట్‌కు ఓకే చెప్పరు డాక్టర్. తర్వాత వారి మధ్య చాలా కాలం చాటింగ్ నడిచింది. మధ్యలో బిజినెస్ ప్రస్తావన వచ్చింది. తనకు ట్రేడింగ్‌లో మంచి ఎక్స్‌పీరియన్స్ ఉందని చెప్పి మాయమాటలు చెప్పింది. వాటిని అంతగా నమ్మకం కుదరలేదు. కానీ చూద్దాంలే అని చెప్పి కాస్త తక్కువ పెట్టుబడితోనే మొదలు పెట్టారు. అంతే వాటికి భారీ లాభాలు వచ్చాయి. ఇలా వారు పంపించిన లింక్‌లు ఆధారంగా పెట్టుబడులు పెట్టారు. మొదట్లో లాభాలు రావడంతో పెట్టుబడి పెంచారు. అయితే ఒక స్థాయి దాటిపోయిన తర్వాత లాభాలు కనిపిస్తున్నాయి కానీ వాటిని విత్‌డ్రా చేసుకునేందుకు వీలు లేకుండా పోయింది. అప్పటికే పెద్దగా నష్టాలు లేనందున వాటి గురించి డాక్టర్ పట్టించుకోలేదు. కానీ అటు నుంచి తీవ్ర ఒత్తిడి వచ్చింది. కొద్దిగా ట్యాక్స్ కట్టేస్తే ఆ డబ్బులు వస్తాయని కూడా చెప్పింది. దీన్ని కూడా పట్టించుకోలేదు. కానీ ఒత్తిడి పెరగడంతో డబ్బులు ఊరికే ఎందుకు వదులుకుంటారని చెప్పడంతో మనసు మెత్తబడింది. వారు చెప్పినట్టుగా పంపిన లింక్‌ల ద్వారా వాళ్లు చెప్పిన డబ్బులు పే చేశారు. అంతే అప్పటి వరకు తరచూ వచ్చేఫోన్‌లు రావడం మానేశాయి. మోనిక కూడా స్పందించడం లేదు.దీంతో మోసపోయినట్టుగా భావించిన డాక్టర్ పోలీసులను ఆశ్రయించాడు. మొత్తంగా సైబర్ నేరగాళ్లకు 14కోట్లు ముట్టచెప్పినట్టు తేలింది. వివరాలు తెలుసుకున్న పోలీసులు విచారణ మొదలు పెట్టారు.

## ముగిసిన మొదటి విడత నామినేషను

విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఈ ప్రక్రియ గురువారం ప్రారంభం అయిన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం నామినేషన్ల గడువు ముగిసింది. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు గాను 8198 నామినేషన్లు వచ్చాయి. 11,502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయ్యాయి.

మొదటి విడతలో భాగంగా 189 మండలాల్లోని 4,236 గ్రామ పంచాయితీలు, 37,440 వార్డుల్లో నామినేషన్లను స్వీకరించారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన, అలాగే చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలను అధికారులు వెల్లడించనున్నారు.
ఇక డిసెంబర్ 1 సోమవారం అప్పీళ్ల స్వీకరణ ఉంటుంది. అలాగే డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది. అలాగే డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. ఇక అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడించనున్నారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఆ తర్వాత ఫలితాలను వెల్లడించనున్నారు. ఇక నవంబర్ 30 నుంచి డిసెంబరు 2 వరకు రెండో విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో భాగంగా 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు అధికారులు.

# వర్షాకాలంలో ఖర్జూరాలు తింటే..?

ప్రతి రోజు మూడు ఖర్జూరాలు తినడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఫైబర్, ప్రోటీన్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్ వంటి మూలకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఎదురయ్యే ఇన్ఫెక్షన్లు, ఇతర అనారోగ్యాలతో పోరాడే శక్తిని ఖర్జూరాలు శరీరానికి అందిస్తాయి. నిద్రలేమి సమస్యకు ఖర్జూరాలు మంచి మందుగా పని చేస్తాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఖర్జూరాలు తినటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది..ఖర్జూరాల్లో పీచు అధికంగా ఉంటుంది.. మలబద్ధకం, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధిత సమస్యలకు చెక్ పెడుతుంది. ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలోని అనవసర కొవ్వుల్ని కరిగించి, చక్కటి శరీరాకృతిని మనకు అందిస్తుంది. ఖర్జూరంలో కాల్షియం, ఫాస్ఫరస్ ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచుతాయి. ఖర్జూరాలు రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడతాయి. శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది నిద్ర రుగ్మతలను తొలగిస్తుంది. అలెర్జీలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఖర్జూరాలు ఇన్ఫెక్షన్లతో పోరాడి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యలలో కూడా ఉపశమనం కలిగిస్తాయి. నెలసరి సమయంలో ఖర్జూరాలు తీసుకోవడం వల్ల అటు ఆరోగ్యంతో పాటు ఇటు నెలసరి నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచే శక్తి ఖర్జూరాలకు ఉందని పలు అధ్యయనాల్లో రుజువైంది. ప్రసవానికి దగ్గరలో ఉన్న మహిళలు ఖర్జూరం తినడం వల్ల సుఖప్రసవం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఏ వయసు వారైనా సరే..



పరగడుపున ఖర్జూరాలను తీసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజు మూడు ఖర్జూరాలు తినడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఫైబర్, ప్రోటీన్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్ వంటి మూలకాలు లభిస్తాయి. వర్షాకాలంలో జీర్ణ సమస్యలు ఎక్కువగా వస్తాయి. జీర్ణ సమస్యలను దూరం చేసుకునేందుకు ఖర్జూరం తినడం ఉత్తమం. ఖర్జూరంలోని ఫైబర్ ఆహారం అరుగుదలను ప్రోత్సహిస్తుంది.

# అతిగా తిన్నారో కష్టాలు తప్పవట..!

భారతదేశంలో పెస్టిసైడ్స్ నిల్వలు ఎక్కువగా ఉండే పండ్లలో యాపిల్ ఒకటి. యాపిల్ పండ్లలో ఎక్కువగా డైఫినైల్అమైన్ అనే కెమికల్ ఉంటుంది. దాంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉంది. అందుకే రోజుకు ఒకటి లేదా రెండు యాపిల్స్ తినటం ఆరోగ్యానికి మంచిదని, మేలు చేస్తుందని చెబుతున్నారు. వీటి కంటే ఎక్కువగా తింటే పైన చెప్పిన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. కానీ ఎక్కువగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. రోజుకు 20-40 గ్రా ఫైబర్ తీసుకుంటే సరిపోతుంది. యాపిల్ పండ్లలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. అలాగే రక్తంలో షుగర్ లెవెల్స్ పెంచుతాయి. అందుకే ఎక్కువగా యాపిల్స్ తింటే డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. యాపిల్‌లోని కార్బోహైడ్రేట్స్ శక్తిని ఇవ్వడంతో పాటు బరువు పెరగడానికి కారణమవుతాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారు యాపిల్ పండ్లు ఎక్కువగా తినకపోవడమే మంచిది. యాపిల్ పండ్లలో మాలిక్ యాసిడ్ ఉంటుంది. దీని ఆమ్ల స్వభావం వల్ల దంతాలపై ఎనామిల్ పొర దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే దంత సమస్యలు ఉన్నవారు యాపిల్స్ ఎక్కువగా తినకూడదు. యాపిల్ పండ్లు జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవారు తినకపోవడమే మంచిది. వీటిలోని అధిక షుగర్ వల్ల తొందరగా జీర్ణం కాదు. దీంతో అజీర్ణం సమస్య ఏర్పడుతుంది. యాపిల్ పండ్లలో నేచురల్ షుగర్స్, కెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. అందుకే ఈ పండ్లు ఎక్కువగా తింటే గుండె సంబంధ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. యాపిల్ పండ్లు తినడం వల్ల కొంతమందికి నీరసంగా ఉంటుంది.



తిన్న యాపిల్ సరిగా జీర్ణం కాకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. అటువంటి సమస్య ఉంటే యాపిల్ పండ్లు తినకపోవడమే మంచిది. భారతదేశంలో పెస్టిసైడ్స్ నిల్వలు ఎక్కువగా ఉండే పండ్లలో యాపిల్ ఒకటి. యాపిల్ పండ్లలో ఎక్కువగా డైఫినైల్అమైన్ అనే కెమికల్ ఉంటుంది. దాంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉంది. అందుకే రోజుకు ఒకటి లేదా రెండు యాపిల్స్ తినటం ఆరోగ్యానికి మంచిదని, మేలు చేస్తుందని చెబుతున్నారు. వీటి కంటే ఎక్కువగా తింటే పైన చెప్పిన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఈ వ్యాధులకు కొత్తిమీర మందు..!

కొత్తిమీరను వినియోగించడం చాలా సులువు. నేరుగా ఆకులు తినొచ్చు. ప్రతి కూరపై నుంచి జల్లుకోవచ్చు. కొత్తిమీర రైస్ చేసుకోవచ్చు. మజ్జిగలో కలుపుకొని తాగొచ్చు. రసంగా తాగొచ్చు. గ్యాస్, కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు ఉన్న వారికి కొత్తిమీర రసం వాటి నుంచి ఉపశమనం ఇస్తుంది. కొత్తిమీర ఆకులను కషాయంగా చేసి పుక్కిలిస్తే చిగుళ్ల నొప్పులు, దంతాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది 'కొత్తిమీర ఆకు'. కొత్తిమీర ప్రతి ఆహారం రుచి, వాసనను పెంచుతుంది. ఈ ఆకులు రుచిని పెంచడమే కాకుండా మన శరీరానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఆయుర్వేదంలో కొత్తిమీరను ఔషధంగా పరిగణిస్తారు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారు. కొత్తిమీర ఆకులలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో విటమిన్లు ాా, జ, ఖ ఉంటాయి. ఇవి కళ్ళు, చర్మం, ఎముకలకు చాలా ముఖ్యమైనవి. దీనితో పాటు, ఫోలేట్, కాల్షియం, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి మూలకాలు కూడా ఇందులో ఉన్నాయి. కొత్తిమీర జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ మరియు మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీ స్త్రీల మరియు వారి పుట్టబోయే బిడ్డ అభివృద్ధికి




చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.

# ఉదయం టిఫిన్ తినకపోతే..



చాలా మంది టిఫిన్ స్కిప్ చేసి మధ్యాహ్నం నేరుగా భోజనం చేస్తారు. కానీ ఇలా చేయడం వల్ల వారి ఆరోగ్యానికి హానికరం. మన శరీరం ముఖ్యంగా ఉదయం తినే టిఫిన్ నుంచి ఎక్కువ శక్తిని పొందుతుంది. ఉదయం పోషకమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినాలని అంటారు. ఇది శరీరానికి రోజంతా శక్తిని ఇస్తుంది. ఇది మన మొత్తం ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ నేటి బిజీ షెడ్యూల్‌లో.. చాలా మంది దీనిని విస్మరిస్తారు. ఉదయం తమ పనులన్నీ హడావిడిగా చేసిన తర్వాత వారు ఆఫీసుకు వెళ్లే క్రమంలో టిఫిన్‌ను స్కిప్ చేస్తారు.అదే సమయంలో కొంతమంది బరువు తగ్గడానికి అల్పాహారం మానేస్తారు. కానీ ఇలా చేయడం అస్సలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అల్పాహారం మానేస్తే ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. ఇది రోజంతా అలసట, బలహీనతకు కారణమవుతుంది. దీని కారణంగా మానసిక స్థితిలో హెచ్చుతగ్గులు వస్తాయి. టిఫిన్ తినకపోతే వచ్చే మార్పులు : అల్పాహారం మానేసే వ్యక్తులు తమ బరువు తగ్గుతుందని, టైమ్ సేవ్ అవుతుందని అనుకుంటారు. కానీ అది వారి ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అల్పాహారం తీసుకోకపోవడం వల్ల శరీరానికి శక్తి అందదు. దీనివల్ల శరీరంలో రక్తంలో చక్కెర పరిమాణం తగ్గుతుంది. అలసటగా అనిపించడం, పనిపై దృష్టి పెట్టడంలో ఇబ్బంది పడటం జరుగుతుంది. దీంతో పాటు ఎక్కువసేపు ఆకలితో ఉండటం వల్ల జీవక్రియ మందగిస్తుంది. ఇది బరువు పెరగడానికి కారణమవుతుంది. టిఫిన్ లాభాలు : ఉదయం అల్పాహారం తీసుకోవడం వల్ల శరీరానికి రోజంతా శక్తి లభిస్తుంది. జీర్ణవ్యవస్థ కూడా బాగా పనిచేస్తుంది. అందువల్ల మీరు అల్పాహారాన్ని ఎప్పుడూ స్కిప్ చేయొద్దు. ఇది మీ శరీరానికి రోజంతా ఇంధనంగా పనిచేస్తుంది. సరైన అల్పాహారం తీసుకోవడం ద్వారా రోజంతా శక్తివంతంగా, ఫ్రెష్‌గా ఉంటారు. దీంతో పాటు అల్పాహారంలో పోషకాలు ఉన్న ఫుడ్ తినాలి. టిఫిన్‌లో ఏం తినాలి : అల్పాహారంలో పోషకమైన, శక్తితో నిండిన ఆహారాలు గంజి, ఉడికించిన గుడ్డు, పండ్లు, గింజలు, పెరుగు, తృణధాన్యాల రోటీలు తీసుకోవాలి. ఇది ఆరోగ్యకరమైన శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్, ఫైబర్‌ను అందిస్తుంది. మీకు అల్పాహారం తీసుకోవడానికి సమయం దొరకకపోతే స్మూతీస్, ఫ్రూట్ సలాడ్ లేదా గింజలను తినవచ్చు. ఇవి సులభంగా, త్వరగా జీర్ణమవుతాయి.

# శరీరంలో ఈ సంకేతాలు కనిపిస్తున్నాయా..?





మీకు ఉదయం పూట కొంచెం అలసట లేదా బలహీనత అనిపిస్తుందా? అయితే, దానిని అస్సలు విస్మరించవద్దు. కొన్నిసార్లు ఈ చిన్న సమస్యలు కూడా ఒక పెద్ద వ్యాధికి సంకేతం కావచ్చు. ఇది డయాబెటిస్ కు సంకేతం కావొచ్చు.. ఇది క్రమంగా శరీరాన్ని దెబ్బతీస్తుంది.. దాని లక్షణాలు ఉదయం మొదట కనిపించడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో, ఈ లక్షణాలను సకాలంలో గుర్తించి వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. చెడు జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా, మధుమేహం (డయాబెటిస్) కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి పిల్లల నుండి పెద్దల వరకు అందరినీ బాధితులుగా మారుస్తోంది. వాస్తవానికి ఇది ఎప్పటికి నయం కానీ చాలా ప్రమాదకరమైన వ్యాధి.. ఇది క్రమంగా శరీరాన్ని బలహీనపరుస్తుంది. దీనిని సకాలంలో గుర్తించకపోతే, ఇది తీవ్రమైన రూపాన్ని తీసుకోవచ్చు. చాలా మంది పరిస్థితి మరింత దిగజారే వరకు దాని లక్షణాలను తెలుసుకోలేరు. కానీ ఉదయం వేళ శరీరంలో మధుమేహానికి సంబంధించి కొన్ని ప్రారంభ సంకేతాలు కనిపిస్తాయని మీకు తెలుసా..? డయాబెటిస్ అనేది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఒక దీర్ఘకాలిక వ్యాధి.. ఇది శరీరానికి తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేనప్పుడు లేదా ఇన్సులిన్ ను సరిగా ఉపయోగించలేనప్పుడు వస్తుంది. మీరు ప్రతి ఉదయం అలసిపోయి బలహీనంగా అనిపిస్తే.. అది ప్రమాద సంకేతం కావచ్చు. ఈ రకమైన లక్షణం మధుమేహాన్ని సూచిస్తుంది. ఉదయం శక్తి తక్కువగా ఉండటం అంటే శరీరంలో ఏదో సమస్య ఉందని అర్థం.. రక్తంలో అధిక చక్కెర స్థాయి కారణంగా, మీరు నీరసంగా లేదా శక్తి లేకపోవడంతో బాధపడవచ్చు. మీరు ఉదయం నిద్రలేవగానే చాలా దాహం వేస్తుందా..? లేదా మీ నోరు త్వరగా ఎండిపోతుందా? అయితే, ఇది కూడా రక్తంలో అధిక చక్కెరకు సంకేతం కావచ్చు. చక్కెర స్థాయి పెరిగినప్పుడు, మూత్రపిండాలు మూత్రం ద్వారా అదనపు గ్లూకోజ్‌ను బయటకు పంపడానికి ప్రయత్నిస్తాయి.. దీనివల్ల శరీరంలో నీరు లేకపోతుంది. ఉదయం నుండి మీకు చాలా దాహం వేస్తుంది.. అంతేకాకుండా మీ నోరు త్వరగా ఎండిపోవడం ప్రారంభమవుతుంది.అధిక రక్తంలో చక్కెర కళ్ళను కూడా ప్రభావితం చేస్తుంది. రక్తంలో చక్కెర పెరగడం వల్ల, కొన్నిసార్లు మనం సరిగ్గా చూడలేము. మీకు అకస్మాత్తుగా అస్పష్టంగా కనిపించడం ప్రారంభిస్తే, మీ రక్తంలో చక్కెర స్థాయి పెరిగే అవకాశం ఉంది. అస్పష్టమైన దృష్టి సమస్యను విస్మరించడం ఆరోగ్యానికి ప్రమాదకరం.రక్తంలో అధిక చక్కెర స్థాయిలు మూత్రపిండాల ద్వారా ఎక్కువ నీటిని తొలగించడానికి కారణమవుతాయి.. దీని వలన తరచుగా మూత్ర విసర్జన జరుగుతుంది. తరచుగా మూత్ర విసర్జన చేస్తుంటే వైద్యులను సంప్రదించండి.. దీనితో పాటు, చేతులు లేదా కాళ్ళలో జలదరింపు లేదా చేతులు లేదా కాళ్ళు తిమ్మిరి.. అటువంటి లక్షణాలు డయాబెటిస్ సంకేతమని వైద్య నిపుణులు చెబుతున్నారు. మీరు ఉదయాన్నే ఈ లక్షణాలను చూస్తున్నట్లయితే.. వెంటనే వైద్యులను సంప్రదించి.. పరీక్షలు చేయించుకోండి..

# వైట్ రైస్ కాకుండా మిల్లెట్స్ తింటున్నారా..?



మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మిల్లెట్స్ తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని పోషకాలు శ్వాస ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మధుమేహం, అధిక బరువు సమస్య కారణంగా ప్రస్తుతం చాలామంది వైట్ రైస్ బదులు మిల్లెట్స్ తీసుకుంటున్నారు. ముఖ్యంగా మార్కెట్లో రాగులు, జొన్నలు, సామలు, కొర్రలు, సజ్జలు, అరికెలు, ఊదలకు డిమాండ్ పెరిగింది. ఆరోగ్య నిపుణులు అభిప్రాయయం మేరకు ఈ మిల్లెట్స్ తినడం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. మిల్లెట్స్‌లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇవి కొంచెం తిన్నా కూడా కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో బరువు పెరగకుండా కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి తిన్నా కూడా రక్తంలో షుగర్ నెమ్మదిగా రిలీజ్ అవుతుంది. దీంతో డయాబెటిస్ ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీర కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. అలాగే క్యాన్సర్ కణాల పెరుగుదల అడ్డుకుంటాయి. తద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో ఫైబర్, హెల్తీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్ కరిగించి గుండెకు, గుండె నుంచి అవయనాలకు రక్తప్రసరణ మెరుగుపరుస్తాయి. తద్వారా గుండె సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. మిల్లెట్స్‌లో కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని పెంచుతాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. మిల్లెట్స్‌లో సంపూర్ణ ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మిల్లెట్స్ తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని పోషకాలు శ్వాస ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అన్నారు. శనివారం జిల్లాలోని నిజాంపేట్ మండలం చెల్మెడ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్టీవో రమాదేవి తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం 2025-26 వానకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలని సమకూర్చాలని తెలిపారు. . అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు సందర్శించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మెదక్ ఆర్డీవో రమాదేవి, నిజాంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటిన బీఆర్ఎస్ నాయకులు

**- వేములవాడ లో ఘనంగా దీక్షా దివస్**

**- అమరవీరుల కు ఘన నివాళులు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) దీక్షా దివస్ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి,అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి%-%రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి,పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.అలాగే మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గన్నమనేని రామారావు, సిరిగిరి చందు, మారం కుమార్, ముద్రకోల వెంకన్న, జోగిని శంకర్, కొండ కనకయ్య, నీలం, శేఖర్, కమలాకర్ రెడ్డి, గుడిసె సదానందం, నీరటి మల్లేశం, వెంగల శ్రీకాంత్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు, అంజత్ పాషా, సందీప్, ప్రకాష్, శ్రీనివాస్, వాసాల శ్రీనివాస్, భాస్కర్, గుడిసె దేవరాజు, హరీష్, సుమన్ తదితరులు హాజరయ్యారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, అమరవీరుల ఆశయ సాధనకే బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

# రోడ్డు వేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల బహిష్కరణ?

**- రేగులగూడెం గ్రామస్తుల ఆందోళన**



కారేపల్లి : కంకరతేలిన రహదారిపై నరకయాతన పడుతున్నామని ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ శనివారం రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజలు అందోళనకు దిగారు. 2006లో ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద గేటుకారేపల్లి రైల్వే గేటు నుండి అనంతారం మీదుగా గోవింద్తండా వరకు బీటీ రోడ్డు మంజూరైంది. దాని పనులను గుత్తేదారు మధ్యలోనే ఆపివేయడంతో 20 ఏండ్లుగా కంకర తేలిన రహదారిపై రాకపోకలు సాగిస్తూ 10 గ్రామాల ప్రజలు అవస్తలు పడుతున్నారు. అనంతారం నుండి గోవింద్తండా వరకు తర్వాత కాలంలో బీటీ అయినా రైల్వే గేట్ నుండి అనంతారం 2 కిలోమీటర్లు మాత్రం బీటీ కాలేదు. దానిపై మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు, కలెక్టర్లకు వినతులు ఇచ్చినా స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను సైతం బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈసం ఐలయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, ఆవుల కృష్ణసాగర్, రెడ్డిబోయిన రాంకోటి, ఆవుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా దివ్యాంగుల క్రీడలు.. ప్రారంభించిన అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ రూరల్ : విజయానికి వైకల్యం అడ్డంకి కాదని, ప్రతిభ, దృఢ సంకల్పం ముందు వైకల్యం అల్పమైనదిగా కనిపిస్తుందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. డిసెంబర్ 3న జరుపుకునే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం మెదక్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్టేడియంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల పిల్లల కోసం నిర్వహించిన క్రీడా పోటీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.వివిధ వైకల్యం కలిగిన దివ్యాంగులు ఉత్సాహంగా క్రీడలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. వైకల్యం శరీరానికి, మనసుకు సంబంధించినది కావచ్చు.. కానీ హృదయానికి సంబంధించినది కాదని అన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. పరుగు పందెం, షార్ట్ ఫుట్, చెస్, జావెలిన్ త్రో, క్యారమ్ , క్రీడలు నిర్వహిస్తున్నామని సత్తా చాటిన వారికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు వారి ప్రతిభను గుర్తించి బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, మెదక్ సీడీపీఓ స్వరూప, సంక్షేమ శాఖ సిబ్బంది, దివ్యాంగుల సంక్షేమ శాఖ యూనియన్ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# 14 రాష్ట్రాల ప్రతినిధులతో వేములవాడలో బీడీ కార్మికుల జాతీయ కౌన్సిల్ సమావేశాలు

**- కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి**

**- వేములవాడ జాతీయ కౌన్సిల్**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్లో శనివారం ఆల్ ఇండియా బీడీ, సిగార్, టోబాకో వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంటి బాలరాజు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించి సమావేశాలను ప్రారంభించారు.ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి (మాజీ ఎమ్మెల్యే,సీపీఐ జాతీయ నాయకులు),
కామ్రేడ్ ఎస్. విలాస్ (బీడీ సంగం రాష్ట్ర ఇంచార్జ్),
కామ్రేడ్ మంద సుదర్శన్ (సీపీఐ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి),
కామ్రేడ్ ఎస్. కాశీవిశ్వనాదం (ఆల్ ఇండియా బీడీ సిగార్ టోబాకో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి),
కామ్రేడ్ నవాబ్ (జాతీయ బీడీ ఫెడరేషన్ నాయకులు) పాల్గొన్నారు.సభాధ్యక్షులుగా
బి. గోవర్ధన్ (తెలంగాణ రాష్ట్ర బీడీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు) వ్యవహరించగా,
కామ్రేడ్ సుతారి రాములు (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి),
కామ్రేడ్ కదారి రాములు (ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీడీ సంగం జిల్లా గౌరవ అధ్యక్షులు),
కామ్రేడ్ కొక్కుల శాంత,
కామ్రేడ్ కెవి అనసూర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో బీడీ పరిశ్రమ విస్తరించి ఉందని తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 1965లో తెలంగాణలో బీడీ కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక ఉద్యమాల ద్వారా కనీస కూలీ,పీఎఫ్, బోనస్, ఆదివారం పండుగ సెలవులు, కరువుభత్యం, కనీస పెన్షన్ వంటి హక్కులు సాధించామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కార్మికుల తరఫున ముఖ్య డిమాండ్లను ప్రస్తావించారు. వెయ్యి బీడీలకు రూ.300 కూలీ ఇవ్వాలి, కాంట్రాక్టు విధానం రద్దు చేయాలి, పదవీ విరమణ అనంతరం గ్రాట్యూటీ చెల్లించాలి, నెలకు 26 పని దినాలు కల్పించాలి, నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలి, ప్రతి జిల్లాలో సంక్షేమ దవాఖానాలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి, బీడీ పరిశ్రమపై ఆంక్షలు తొలగించాలి,జీఎస్టీ పన్ను తగ్గించాలి,ఈపీఎఫ్ఓ ద్వారా కనీసం రూ.5,000 పెన్షన్ అందించాలి, వేతనాలను బ్యాంకు ద్వారా కాకుండా కార్మికుల చేతికి చెల్లించాలి, అలాగే ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4,000 జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో
బీడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జ వేణు,
శ్రీగాద దేవదాసు, వడ్డెపల్లి లక్ష్మన్,పండుగ పోచమల్లు,
సుంకనపల్లి శాంతా,గాజుల రాధ,దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల జాతీయ కౌన్సిల్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని ధాన్యం కొనుగోలు వ్యాపారికి జరిమానా



కారేపల్లి : లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారి నుండి మార్కెట్ ఫీజుతో పాటు జరిమానా వసూలు చేసినట్లు ఇల్లెందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేశ్కుమార్ తెలిపారు. ఖమ్మంకు చెందిన కె.వెంకటరమణ అనే వ్యాపారి లైసెన్స్ లేకుండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేస్తుండగా పట్టుకున్న మార్కెటింగ్ అధికారులు వ్యాపారికి రూ.2,800 మార్కెట్ ఫీజు, రూ.10 వేల జరిమానా విధించినట్లు వెల్లడించారు. వ్యాపారులు తప్పనిసరిగా లైసైన్స్ తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు లైసైన్స్ లేని వ్యాపారులకు పంటను అమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది సీహెచ్.లక్ష్మయ్య, జి.రంజిత్, వై.మధు, ఐ.సందీప్, ఈ.రమేశ్ పాల్గొన్నారు.

# 'బీసీ ప్రజా ప్రతినిధులు తక్షణమే పదవులకు రాజీనామా చేయాలి'



నల్లగొండ, నవంబర్ 29 : బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న గడియారం సెంటర్లో బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గాడిదలకు బ్యానర్లు కట్టి నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు చట్టబద్ధంగా ఇస్తామన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోగా, బీసీలను నమ్మించడానికి తమ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం నుండి 60 శాతం వరకు జనరల్ స్థానాల్లో కూడా అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్, బిజెపిలు ప్రకటించాయని, కానీ ఆచరణలో అమలు చేయడానికి కనీస కసరత్తు కూడా చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీలకు నిజంగానే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు బీసీలపైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెచ్చిన జీఓ నంబర్ 9 ద్వారా బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,300 సర్పంచ్ స్థానాలను అన్ని జిల్లాల్లో, వివిధ గ్రామాలను బీసీలకు రిజర్వేషన్ చేసిందని, కనీసం ఈ ప్రతిపదిక అయినా బీసీలకు అవకాశం కల్పిస్తామని ఏ పార్టీ ప్రకటించడం లేదన్నారు. దీనిని బట్టి చూస్తే రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేయడానికి ప్రకటనలు గుప్పిస్తారు తప్పా ఆచరణలో మాత్రం శూన్యమని అన్నారు.

### సర్పంచులుగా బీసీలు ఎన్నికల బరిలో నిలబడాలి

అగ్రకుల రాజకీయ పార్టీల మోసాన్ని బీసీలు గ్రహించి బీసీలకు చట్టబద్ధంగా రావాల్సిన ఆరు వేల గ్రామ పంచాయతీలు బీసీలవేనని, జనరల్ కోటా అంటే అగ్ర కులాలకు రిజర్వేషన్ కాదని, బీసీ రిజర్వేషన్లను గండి కొట్టి బీసీ రిజర్వేషన్లకు రావాల్సిన గ్రామ సర్పంచ్ స్థానాలను జనరల్ గా మార్చారని, అందుకే జనరల్ స్థానాలు కూడా బీసీలు కైవసం చేసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాల్లో సర్పంచులుగా బీసీలు ఎన్నికల బరిలో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. జనరల్ స్థానాల్లో నిలబడిన బీసీలను గెలిపించుకునే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందన్నారు. బీసీల రాజ్యాధికారానికి సర్పంచుల సీటే ప్రాతిపదిక కావాలన్నారు.(ఎన్నికల షెడ్యూల్ తో సంబంధం లేకుండా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తెలిపారు. అందులో భాగంగా గాడిదలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు చిలకరాజు సతీష్కుమార్, మార్గం సతీష్కుమార్, కన్వీనర్ కర్నాటి యాదగిరి, పట్టణ చైర్మన్, పుట్ట వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి గజ్జి అజయ్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రటరీలు అనంత నాగరాజు గౌడ్, గడగోజు విజయ్, చెన్నోజు రాజు, ముదిరాజ్ సంఘం నాయకుడు దొడ్డు కృష్ణమూర్తి, యువజన సంఘం నాయకులు కొంపల్లి రామన్న గౌడ్ పాల్గొన్నారు.

# సమాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ కమాన్ చౌరస్తా : విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివార స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా జిల్లా నుంచి సైన్స్ ఎగ్జిబిట్లు రాష్ట్ర, జాతీయస్థాయికి ఎంపికవడం గర్వకారణమన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్లో సైన్స్ మ్యూజియం ఉన్నదని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు.ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని వివరించారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనలో, ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి , జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్ భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్, బాల భవన్ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీసులు కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా



రామగుండం : కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు కుటుంబసభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారితో పాటు ఏఆర్ ఎస్సై ఫారికొద్దిన్ను పోలీస్ కమిషనర్ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేస్తున్న అధికారులు విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతోపాటు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారేనన్నారు.ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించాలి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్ మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ బాలాజీ వలస ఆదివాసీ గ్రామ సందర్శన

చుంచుపల్లి, నవంబర్ 29 : చుంచుపల్లి మండలం పెనగడప గ్రామ పంచాయతీకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల గ్రామం, ఛత్తీస్గఢ్ నుండి వలస వచ్చిన గుత్తి కోయ ఆదివాసుల నివాస ప్రాంతమైన మర్రిగూడెంను మండల విద్యాశాఖ అధికారి బాలాజీ తమ ఉపాధ్యాయ బృందంతో కలిసి శనివారం సందర్శించారు. ఇక్కడి పిల్లలు పాఠశాల లేక చదువుకు దూరంగా ఉన్నందున వారు చదువుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయిస్తానని, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయిస్తానని తెలిపి ఆరోగ్యం %-% శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కరిముల్లా, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలు, రాము పాల్గొన్నారు.

## రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం: ఒకరు మృతి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా మునీరాబాద్ రింగ్ రోడ్డు పైన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హెచ్.పీ గ్యాస్ ట్యాంకర్, టాటా పంచ్ కార్ ఢీకొనడంతో గ్యాస్ ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. చర్లపల్లి నుంచి గ్యాస్ నింపుకొని గ్యాస్ ట్యాంకర్ మహారాష్ట్రకు వెళుతుండగా మునిరాబాద్ రింగ్ రోడ్డు పైన టాటా పంచ్ కార్ ఢీకొనడంతో గ్యాస్ ట్యాంకర్ రింగ్ రోడ్డు పైనుంచి కింద పడడంతో ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తమిళనాడుకు చెందిన రామరాజ (45) అని హెచ్.పీ గ్యాస్ ప్రతినిధులు తెలిపారు అని. అయితే రెండు వాహనాలు ఒకే వైపు నుంచి ప్రయాణిస్తుండగా ప్రమాదం ఎలా అర్థం కావడం లేదు. అయితే రింగ్ రోడ్డు పైనుంచి గ్యాస్ ట్యాంకర్ కింద పడడంతో ట్యాంకర్ నుండి గ్యాస్ లీక్ కావడంతో మరో పెద్ద ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న హెచ్.పీ గ్యాస్ ప్రతినిధులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గ్యాస్ లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఘటనపై పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## పదవి విరమణ పొందిన ఏ ఆర్ ఎస్సై రాజేశ్వర్ ని ఘనంగా సన్మానించిన ఎస్పీ అశోక్ కుమార్

**-జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు**



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) పోలీస్ శాఖలో గత 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్సై రాజేశ్వర్ ను శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, సిబ్బంది పాల్గొన్నారు

## మేడ్చల్ ప్రజలకు ఆధునిక వైద్య సేవలను

**మెడిసిటి హాస్పిటల్స్ గ్రూపు సంస్థ అయిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ లో మొట్ట మొదటి స్ట్రోక్ యూనిట్, క్యాత్ ల్యాబ్ తో పాటూ పలు ఆదునిక వైద్య సదుపాయాలను మేడ్చల్ లోని మెడిసిటీ హాస్పిటల్స్ గ్రూపు సంస్థ అయిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారు అందుబాటులోనికి తెచ్చిన విషయం తెలిసిందే. ఇలా ఒక వైపు అత్యాధునిక వైద్య సదుపాయాలను కలుగజేస్తూనే మేడ్చల్ ప్రజలకు అందుబాటైన ధరలలో చికిత్స అందించడానికి ప్రత్యేక చికిత్సా ప్యాకేజీలను అందుబాటులోని తెచ్చింది. ఈ ప్యాకేజీలలో భాగంగా గర్భిణి మహిళలకు అత్యంత అందుబాటైన ధరలలో ప్రసవ సమయాలలో అత్యంత నాణ్యమైన, ఆధునిక వైద్యాన్ని అందించడానికి ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. ఈ ప్యాకేజీలో భాగంగా సాధారణ ప్రసవమైనా, సిజేరియన్ ద్వారా ప్రసవమైనా హాస్పిటల్ ఖర్చు తో పాటూ మందు, ఇతరత్రా చికిత్సలు మరయు సదుపాయాలు, చిన్నారికి అవసరమైన చికిత్స అన్నీ కలుపుకొని రు. 49999 కే అందించాలని నిర్ణయించారు. అలానే హిప్ రీప్లేస్మెంట్ చేసుకొనే వారికి అన్ని ఖర్చులు కలుపుకొని రు. 1,50,000 వేల ప్యాకేజి మరియు పూర్తి మోకాలు జాయింట్ మార్పిడి అవసరమైన వారికి అన్ని ఖర్చులు కలుపుకొని రు. 1,20,000 వేల ప్యాకేజి క్రింద చేయనున్నారు. ఈ సదుపాయాన్ని మేడ్చల్ ప్రాంత వాసులు వినియోగించుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు. త్వరలోనే మరిన్ని చికిత్సలను కూడా అందుబాటైన ధరలలో అందించడానికి సిద్ధమవుతున్నట్లు హాస్పిటల్ ప్రకటించింది.

## సాయిరామ్ లిటిల్ ఆర్ట్స్ స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం




నాచారం (ప్రశ్న న్యూస్) సాయిరామ్ లిటిల్ ఆర్ట్స్ స్కూల్ శ్రీసాయి నగర్ నాచారంలో సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారంతో విజయవంతంగా జరిగింది. దీనికి ఈ ప్రోగ్రామ్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ రాచర్ల అర్చన కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా విజ్ఞాన శాస్త్రం పై మరింత ఆసక్తి పెంచుకున్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరూ వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెస్లీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పూల కోటేశ్వరయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేతలు శృతి , గడ్డం వీరస్వామి, అర్జున్, ఆశాడపు మధు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ తెలంగాణ మలివిడత

# ఉద్యమంలో చారిత్రక ఘట్టం.

**తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఏనాడూ మరువలేనిది.**

**అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచింది .**

**మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతనర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి లక్ష్మారెడ్డి**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమం శనివారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పీఏసిఎస్ చైర్మన్ సిహెచ్.హనుమంత్ రెడ్డి,జిల్లా నాయకులతో కలసి జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఉద్యమం నాటి ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి నాయకులు కార్యకర్తలతో తిలకించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన దశా దిశను మార్చిన అపురూప గట్టమే దీక్ష దివస్ అని మెదక్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ మలివిడత ఉద్యమ చరిత్రలో దీక్షా దివస్ ఒక మహత్తర ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఏనాడూ మరువలేనిది. 'కేసీఆర్ సచ్చుడో%ా% తెలంగాణ వచ్చుడో' అన్న ధృఢ సంకల్పంతో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రజా ఉద్యమానికి నూతన దిశను చూపింది" అని గుర్తుచేశారు.అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచిందని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాలన్నీ ఏకమై ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి అండగా నిలిచాయని గుర్తు చేశారు. సబ్బండ వర్గాలను ఒకతాటిపైకి తీసుకువచ్చి, ఉద్యమానికి మలుపుతిప్పిన రోజు నవంబర్ 29 ఎప్పటికీ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ఈ దినం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. తెలంగాణ నలు దిక్కులను ఏకం చేసిందే దీక్షాబి దివాస్ అని కొనియాడారు. 11 రోజుల కఠోర దీక్షకు దక్కిన ఫలితమే తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు.2009 నవంబర్ 29 చరిత్ర మలుపు తిప్పిన రోజు.. చారిత్రాత్మక రోజు అని అన్నారు. నవంబర్ 29 కేసీఆర్ దీక్ష ఫలితం, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం అని పేర్కొన్నారు. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 లేదు.. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదని అన్నారు.

జూన్ 2 లేకపోతే తెలంగాణ ఎక్కడిది రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎక్కడిది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీజెడ్పిటిసిలు, ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామపంచాయతీ నామినేషన్ల పర్వం.

**నాగారం సర్పంచిగా నామినేషన్ దాఖలు చేసిన రామ్ సరూప రాజశేఖర్.**

**రామ్ సరూప రాజశేఖర్ అనే వ్యక్తి అందరి మన్ననలు పొంది గ్రామ సర్పంచిగా ముందుకు వెళ్తున్నాడు.**



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీలో పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని వారికి మాటిస్తున్నాను. అభివృద్ధికి మారుపేరుగా రామ్ సరూప రాజశేఖర్ను ప్రజలు ఆదరిస్తారని వారి అభివృద్ధి ద్వేయంగా గ్రామ పంచాయతీకి రామ్ సరూప రాజశేఖర్ శ్రీపాదరావు సౌజన్యంతో శ్రీధర్ బాబు ఆశీస్సులతో నాగారం గ్రామపంచాయతీ ని అన్ని రకాల తాగునీరు సాగునీరు ఏ లోటు లేకుండా అభివృద్ధి పదంలో నడిపించడానికి నా వంతు సహకారం ఎంతైనా ఉంటుందని రామ్ రామ్ సరూప కొనియాడారు అదే విధంగా నాగారం గ్రామపంచాయతీ లోని ఏ సమస్యలున్నా ప్రజల వద్దకే నేను వచ్చి పనులు సకాలంలో పూర్తి చేస్తానని ఈరోజు నామినేషన్ వేసిన రామ్ సరూప ప్రజల ఉద్దేశించి సూచించారు ఎవరి నోట విన్నా వీరందరి కంటే రామ్ సరూప రాజశేఖర్ వల్లే ఈ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉంటే బాగుంటదని శ్రీధర్ బాబు కూడా రాము సరూపకు కు అవకాశం ఇస్తే ఈ గ్రామపంచాయతీని మూడు పువ్వులా ఆరుకాయలుగా తీర్చిదిద్దుతానని రామ్ సరూప ప్రజలకు తెలియజేసినారు.

## సర్పంచ్ ,వార్డు సభ్యుల పదవులు వేలం వేస్తే

# చట్టరీత్య క్రిమినల్ కేసులు

### కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) పోటీ చేసే అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురిచేసిన నేరమే ఎన్నికల ఖర్చులన్నీ నూతన బ్యాంక్ అకౌంట్ లోనే నమోదు చేయాలి

రేపటి నుండి రెండో విడత నామినేషన్ ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి రామాయంపేట, నిజాంపేట్ మండలాలలో రెండో విడత నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్ల పరిశీలనలో కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం , రామాయంపేట, నిజాంపేట మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్ ఈరోజు పూర్తవుతుందని , జిల్లాలో 492 గ్రామ పంచాయతీల మొదటి విడతగా 27 నవంబర్ నుంచి 29 నవంబర్ వరకు నామినేషన్ ప్రక్రియ మొదలైంది అన్నారు. మొదటి విడతలో 160 గ్రామ పంచాయతీలకు, 1402 వార్డులకు నామినేషన్ చివరి రోజు కావడం తో అధికార్లు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్ స్వీకరించాలన్నారు. రేపటి నుంచి రెండో విడతగా 8 మండలాలలో 149గ్రామపంచాయతీలకు,1290 వార్డులకు నామినేషన్ ప్రక్రియ మొదలు కాబోతుందన్నారు . రేపటినుండి డిసెంబర్ రెండు వరకు నామినేషన్ ప్రక్రియ ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అర్హత గల అన్ని పత్రాలు సమర్పించాలన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులకు కుల సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులు సర్టిఫికెట్లు ఆలస్యం అయితే నామినేషన్ ఫామ్ లో పార్ట్ 3 లో అభ్యర్థుల వివరాలు పొందుపరిచే అవకాశం కూడా ఉందన్నారు. అభ్యర్థులందరూ నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలని ఎన్నికల ఖర్చులన్నీ నూతన బ్యాంక్ అకౌంట్ తోనే లావాదేవీలు జరగాలన్నారు .బ్యాంక్ అధికారులకు పోస్టల్ అధికారులకు కూడా ఒక్కరోజులోనే బ్యాంక్ అకౌంట్,పోస్టల్ అకౌంట్ ఇవ్వాలని ఆదేశించమన్నారు. సర్పంచి, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీలకు ఎలాంటి బకాయి ఉండకుండా నోడ్యూ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. సర్పంచు వార్డు పదవులకు లాంటి వేలం పాటలు పెట్టరాదు అన్నారు. పోటీచేసిన అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామన్నారు. ప్రజాస్వామ్యం లో పోటీ అవసరమని, పోటీ ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పవచ్చని తెలిపారు. పోటీచేసే అభ్యర్థులకు ఎలాంటి పర్మిషన్లు అయినా సభలు, సమావేశాలు ,వాహన పర్మిషన్లు స్థానిక సహస్ర కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు .ఎన్నికల సంఘం నియమ నిబంధనలో తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## విత్తన మరియు ఎరువుల డీలర్ల

# ఆత్మ సౌజన్యంతోశిక్షణ కార్యక్రమం

**జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) హవేలీఘన్పూర్ మండలం రైతు వేదిక నందు మెదక్ జిల్లాలో గల పురుగుమందుల మరియు ఎరువుల విత్తన డీలర్లకు 48 వారాలపాటు వ్యవసాయ విస్తరణ సేవల విభాగంపై సర్టిఫికెట్ ప్రోగ్రాం కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆత్మ సౌజన్యంతో నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమంలో డీలర్లకు విత్తన మరియు పురుగుమందులు ఎరువుల చట్టాలపై అవగాహన మరియు వ్యవసాయానికి సంబంధించి విత్తన దశ నుంచి మొదలుకొని పంట కోత వరకు జరిగే వివిధ అంశాలలో సమగ్ర పోషక యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ చర్యలు సమగ్ర వ్యవసాయ విధానాలపై డీలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవకుమార్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నమోదుచేసుకున్న అటువంటి డీలర్లు అందరూ 48 వారాలపాటు తప్పనిసరిగా విధిగా హాజరు అవుతూ విత్తనాల పురుగుమందులు ఎరువుల చట్టాలపై అవగాహన పెంచుకుంటూ వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో వస్తున్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు రైతుల యొక్క ఆదాయ పెంపుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి మరియు పంట కోత అనంతరం ఉత్పత్తుల నుండి ఉప ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి అధిక ఆదాయం పొందే విధంగా తీసుకోవాల్సిన చర్యలు గూర్చి తాము నేర్చుకొని రైతాంగానికి సేవ చేయాలని డీలర్లకు సూచించడం జరిగింది ..ఈ కార్యక్రమానికి నలభై ఎనిమిది వారాల పాటు సమన్వయకర్తగా నరేందర్ పెండ్యాల వ్యవహరిస్తారు అన్నారు. 2023 .24 సంవత్సరానికి ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన డీలర్లకు సర్టిఫికెట్లను జిల్లా వ్యవసాయ అధికారి చేతులమీదుగా ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు టెక్నికల్ శ్రీ విన్సెంట్ వినయ్ ,సహాయ వ్యవసాయ సంచాలకులు మెదక్ డివిజన్ శ్రీ మతి విజయనిర్మల ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ మరియు మండల వ్యవసాయ అధికారులు టెక్నికల్ యాదగిరి నాగ మాధురి మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి మరియు డీలర్లు పాల్గొన్నారు.

## నేనే ఆంధ్ర కింగ్ అని చెప్పగానే

# కంగారు పడ్డా!: ఉపేంద్ర



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషించారు. ఈ చిత్రం గురువారం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై బ్లాక్‌బస్టర్ స్పందనతో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు. మళ్లీ భారీగా పెరుగుతున్న వెండి, బంగారం ధరలు.. తులం గోల్డ్ ఎంతంటే? మరిన్ని కనుగొనండి తెలంగాణ పర్యాటక ప్యాకేజీలు తెలంగాణ వార్తలు ఆన్‌లైన్ వార్తాపత్రిక ఈ పేపర్ సభ్యత్వం రాశి ఫలాలు సేవలు బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ స్థానిక ఈవెంట్ టిక్కెట్లు సినిమా టిక్కెట్లు ఆఫర్లు ఆన్‌లైన్ న్యూస్ ఆరోగ్య సంరక్షణ సేవలు ఈ సమావేశంలో రియల్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ.. “ఈ కథ విన్నప్పుడే థ్రిల్ అయిపోయాను. ఎమోషనల్‌గా అద్భుతంగా అనిపించింది. కానీ టైటిల్ ఆంధ్ర కింగ్ అని చెప్పినప్పుడు కాస్త టెన్షన్ అనిపించింది. నేను ఎలా ఆంధ్ర కింగ్ అవుతాను అనిపించింది. కానీ ఇప్పుడు అనిపిస్తుంది... ఇక్కడ ఉన్న వాళ్ళందరూ కూడా ఆంధ్ర కింగ్స్. నేను కింగ్ లాగా ఫీల్ అవుతున్నాను అంటే అది మీ గొప్పతనం. అంత పెద్ద మనసు మీది. నేను గత 25 ఏళ్లుగా ఎప్పుడు ఇక్కడికి వచ్చినా ఇది నా స్థానం అనిపిస్తుంది. డైరెక్టర్ మహేష్ అద్భుతమైన సినిమా తీశారు. హీరో, ఫ్యాన్ మధ్య వున్న డివైన్ ఎమోషన్‌ని అద్భుతంగా చూపించారు. సినిమాకి ఇంత అద్భుతమైన స్పందన ఇచ్చిన ఆడియన్స్‌కి ధన్యవాదాలు”అని అన్నారు. 2026 షెడ్యూల్.. తొలి మ్యాచ్ ఎవరి మధ్యంటే.. డైరెక్టర్ మహేష్ బాబు పి మాట్లాడుతూ.. “రామ్, ఉపేంద్ర మ్యాజిక్ చేశారు. ఒక మంచి టీంతో ప్రయాణం చేసినప్పుడు అద్భుతాలు జరుగుతాయి. అలాంటి అద్భుతం ఆంధ్ర కింగ్ తాలూకా”అని తెలిపారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ “ఈ సినిమాకి వచ్చిన స్పందన చాలా అద్భుతంగా ఉంది. డైరెక్టర్ మహేష్ బాబుకి చాలా గొప్ప పేరు వచ్చింది. రైటింగ్, డైరెక్షన్ అద్భుతంగా చేశారు. ఇది చాలా లాంగ్ రన్ ఉన్న సినిమా. ఇది కేవలం ఫ్యాన్స్‌కి మాత్రమే కాదు ఫ్యామిలీస్, పిల్లలు, యూత్ అందరూ ఎంజాయ్ చేసే కథ. అందరికీ నచ్చి మెచ్చే సినిమా ఇది”అని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్కేఎన్, వివేక్, మెర్విన్ పాల్గొన్నారు.

## సరికొత్త కాన్సెప్ట్‌తో

# స్పోర్ట్ డ్రామా



సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో 'పతంగ్' చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రంను ప్రత్యేక్షంగా వీక్షించి, చిత్ర టీమ్‌ను ప్రశంసించిన ఆయ న 'పతంగ్' చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తన సమర్పణలో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. సినిమాటిక్ ఎలిమెంట్స్, రిషన్ సినిమాస్, మాన్సూన్ టేల్స్ సంస్థ లు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ స్పోర్ట్ డ్రామా చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్, వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. కాగా ఈ చిత్రంలోని ఎమోషనల్ డ్రామా అంటూ కొనసాగే ఓ మాసివ్ పాటను చిత్ర సమర్పకుడు సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్‌బాబు మాట్లాడుతూ “కొత్తతరం అంతా కలిసి ఈ సినిమా చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఖర్చు పెట్టి క్లైమాక్స్‌ను షూట్ చేశారు. ఓ స్టేడియంను తీసుకుని, పతంగుల పోటీ పెట్టి ఎంతో భారీగా ఆ పతాక సన్నివేశాలు తీశారు. సినిమా తప్పకుండా అందరికి నచ్చుతుంది”అని అన్నారు. నిర్మాతల్లో ఒకరైన నాని బం డ్రెడ్డి మాట్లాడుతూ నవ్యమైన కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, జోస్ జిమ్మి పాల్గొన్నారు.

## డిసెంబర్‌లో

# ఆఖరి షెడ్యూల్

అఖిల్ రాజ్, దివిజ ప్రభాకర్, ఆదిత్య శశికుమార్, సదన్, వసంతిక మచ్చ హీరో హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం అర్జునుడి గీతోపదేశం. వరలక్ష్మి శరత్ కుమార్ ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. సతీష్ గోగాడని దర్శకుడిగా పరిచయం చేస్తూ ఫస్ట్ కట్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై త్రిలోక్ నాథ్ కాళిశెట్టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 80 శాతం షూట్ హైదరాబాద్, రాజమండ్రి, అమలాపురం పరిసర ప్రాంతాల్లో జరిగింది. ఆఖరి షెడ్యూల్ డిసెంబర్‌లో మొదలవుతుందని చిత్ర నిర్మాత త్రిలోక్ నాథ్ కాళిశెట్టి తెలిపారు. ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు.



# అఖండ2'లో బాలయ్య నట విశ్వరూపం



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ తమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2డి, 3డి రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. భారీ సంఖ్యలో అభిమానులు హాజరైన ఈ వేడుక అద్భుతంగా జరిగింది. - మళ్లీ భారీగా పెరుగుతున్న వెండి, బంగారం ధరలు.. తులం గోల్డ్ ఎంతంటే? మరిన్ని కనుగొనండి స్థానిక ఎన్నికల సమాచారం సేవలు రాష్ట్ర వార్తలు సేవ స్థానిక కళలు సంస్కృతి ఉత్పత్తులు పర్యావరణ అనుకూల ఉత్పత్తులు ఎడిటోరియల్ సేవ వార్తాపత్రిక చందా అంతర్జాతీయ వార్తలు సేవ విద్యార్థుల కెరీర్ మార్గదర్శకత్వం సినిమా వార్తలు సేవ వార్తాపత్రిక సభ్యత్వం ప్రీరిలీజ్ ఈవెంట్లో నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ 'ఆనాడు చత్రపతి శివాజీ సైన్యంలో కూడా అఘోరాలు ఉండేవారు. గొప్ప పోరాటం చేసేవారు. నా సినిమా ఉగాది పచ్చడి లాంటిది. అన్ని రసాలు ఉండాలి. ఈ సినిమాలో సంయుక్త చేసిన పాట కూడా చాలా మంచి సందర్భంలో వస్తుంది. ఆది పినిశెట్టి చాలా చక్కని పాత్ర చేశారు. తమన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మురళీమోహన్ ఇందులో చాలా అద్భుతమైన పాత్ర చేశారు. ఆకృత్యాలు మీరితే మనిషే ఆ దైవాన్ని తనలో ఆవహించుకుంటాడు అనేదే ఈ సినిమా. సినిమా అద్భుతంగా వచ్చింది. ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్ చాలా అద్భుతమైన పోరాటాలు సమకూర్చారు. నిర్మాతలు రామ్, గోపి లెజెండ్ తో మా ప్రయాణం మొదలైంది. మళ్లీ ఇప్పుడు ఈ సినిమా వారి బ్యానర్ లో చేయడం జరిగింది 'అని అన్నారు. 2026 షెడ్యూల్.. తొలి మ్యాచ్ ఎవరి మధ్యంటే.. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ 'అఖండ ప్రజల్లోకి బాగా చొచ్చుకుని వెళ్లింది. తాండవం చేస్తే నిజంగా పరమేశ్వరుడే కనిపించాలి అనుకుని ఈ సినిమా ప్రారంభించాం.

తీసి చూసుకున్న తర్వాత తెలిసింది అది భగవత్ కార్యక్రమమని. భగవంతుడే ఆ కార్యక్రమాన్ని మాతో చేయించాడు. ఇందులో మేము షూట్ చేసిన కొన్ని లొకేషన్స్ చూస్తే మీకు నమ్మశక్యంగా ఉండవు. ఆ భగవంతుడే మాకు దారి చూపించాడు. అఖండ 2 డిసెంబర్ 5న రిలీజ్ అవుతుంది. వరల్ వైడ్ ప్రేక్షకులు ఈ సినిమాని ఆనందంగా చూడాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. నిర్మాత గోపి ఆచంట మాట్లాడుతూ 'కెమెరా ముందు మా బాలయ్య బాబు తాండవం. కెమెరా వెనకాల డైరెక్టర్ బోయపాటి తాండవం డిసెంబర్ 5న థియేటర్లో ప్రేక్షకులు తాండవం.. ఇది పక్కా. ఈ బ్లాక్ బస్టర్ కాంబినేషన్లో మూడు సినిమాలు వచ్చాయి. దానికి మించి ఇది డబల్ బ్లాక్ బస్టర్ అవుతుంది. డిసెంబర్ 5న దేశం మొత్తం బాలయ్య బాబు నట విశ్వరూపం చూస్తుంది' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమన్, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి, పూర్ణ, మురళీ మోహన్, కబీర్, రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ పాల్గొన్నారు.

## నా పిల్లల ఫొటోలు వాడొద్దు: సెలీనా జైట్లీ విజ్ఞప్తి



బాలీవుడ్ ప్రముఖ నటి, మాజీ మిస్ ఇండియా సెలీనా జైట్లీ కొన్ని రోజుల నుంచి హాట్ టాపిక్‌గా మారారు. తన భర్త పీటర్ హాగ్‌పై గృహహింస, క్రూరత్వం, మోసపూరిత చర్యలకు పాల్పడ్డారని కేసు పెట్టడంతో ఒక్కసారిగా వార్తల్లో నిలిచారు. తాజాగా ఆమె మరో పోస్ట్ పెట్టారు. ఈ వివాదంలోకి తన పిల్లలను లాగొద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. “నా గురించి రాసే ఏ వార్తల్లోనూ నా పిల్లల ఫొటోలు ఉపయోగించవద్దని వేడుకుంటున్నాను. దీనికి అందరూ సహకరించాలని కోరుతున్నా. ఇప్పటికే ఈ విషయంలో నేను తల్లిగా ఎంతో బాధపడుతున్నా” అని పేర్కొన్నారు. ఆ విషయంలో నాన్నకు రుణపడి ఉన్నా: ఐశ్వర్య రజనీకాంత్‌సెలీనా జైట్లీ తన భర్త పీటర్ హాగ్‌పై పెట్టిన గృహహింస కేసు డిసెంబరు 12న విచారణకు రానుంది. తన పిల్లలతో మాట్లాడే అవకాశం ఇవ్వాలని సెలీనా పిటీషన్‌లో కోరారు. నెలకు రూ.10 లక్షల భరణంతోపాటు రూ.50 కోట్ల పరిహారాన్ని పీటర్ నుంచి ప్పించాలన్నారు. సెలీనా జైట్లీ, పీటర్ హాగ్ 2010లో ఆస్ట్రియాలో వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. పలు హిందీ చిత్రాల్లో నటించిన సెలీనా జైట్లీ 2004లో విడుదలైన తెలుగు సినిమా 'సూర్యం'లో నటుడు మంచు విష్ణు సరసన నటించారు.

## ఆ విషయంలో నాన్నకు రుణపడి ఉన్నా: ఐశ్వర్య రజనీకాంత్



ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహించిన చిత్రం 'లాల్ సలాం' ఈ సినిమాలో రజనీకాంత్ ఓ కీలక పాత్రలో నటించారు. తాజాగా ఈ మూవీని ఇఫి వేడుకల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సినిమా విషయంలో తన తండ్రికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.“ఈ సినిమా షూటింగ్ క్షణాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఆ అనుభవాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం రావడం నేను వరంగా భావిస్తున్నా. ఈ ప్రయాణంలో ఎన్నో అనుభవాలు, మరెన్నో కష్టాలు ఎదుర్కొన్నా. 'లాల్ సలాం' తెరకెక్కించడమే ఒక సవాలు. నాన్న నాకు ధైర్యాన్నిచ్చారు. కుమార్తెగానే కాకుండా.. దర్శకురాలిగానూ ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటా. ఆయనను దర్శకత్వం వహించే అవకాశం వచ్చినందుకు ఒక దర్శకురాలిగా, సినీ పరిశ్రమ సభ్యురాలిగా నా కల నిజమైంది. నా ప్రయాణంలో తోడుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు” అని తెలిపారు. ఈ సినిమాలో విష్ణు విశాల్ ( విక్రాంత్ ప్రధాన పాత్రలు పోషించారు. భారత దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్, జీవితా రాజశేఖర్ అతిథి పాత్రల్లో నటించారు. క్రికెట్ ఆట చుట్టూ అల్లుకున్న ఓ యాక్షన్ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందుకోలేకపోయింది.

## ఆసక్తికరంగా కార్తి

# 'అన్నగారు వస్తారు' టీజర్..




తమిళ్ హీరో కార్తీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వా వాతియార్'. ఈ సినిమాకు తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ మూవీ తెలుగు టీజర్ ను సోషల్ మీడియా వేదికగా డైరెక్టర్ అనిల్ రావుపూడి విడుదల చేశారు. టీజర్ ను చూస్తుంటే.. కామెడీ, యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇందులో కార్తి, పోలీస్ ఆఫీసర్ గా నటిస్తున్నారు. ఆయనకు జోడీగా యంగ్ బ్యూటీ కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. సత్యరాజ్, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ప్రజాసేవకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితులై రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం,తడగొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.తాజా మాజీ ఉప సర్పంచ్ భర్త చేపూరి కనుకయ్య, బీఆర్ఎస్ యువ నాయకుడు తడగొండ రాజేష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తోందని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల సహకారంతో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

## యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి



**హైదరాబాదు(ప్రశ్న న్యూస్)** ఓం ఉత్తరఖండ్ లో హరిద్వార్ పూజ్య రాందేవ్ బాబా స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈ నెల 23 నుండి 27 వరకు శిక్షణ పొందినారు. దేశం మొత్తం నుంచి 2000 మంది శిక్షణ పొందిన వారిలో మన పాత నగరం నుంచి సరికొండ నాగేశ్వరావు, అల్లే సత్తయ్య శ్రీ సరస్వతీ శిశు మందిర్ కందికల్ గేట్ పాఠశాల ఆధ్వర్యంలో ఉచితంగా ధ్యానము ప్రాణాయామం సూర్య నమస్కారాలు ఆసనాలు ఆరోగ్య సమస్యల చిట్కాలు అనేకం నేటి సమాజంలో పెరుగుతున్న వత్తిడి వలన వచ్చే మానసిక వత్తిడి కి యోగ సాధన తో మానసిక ప్రశాంతత కొరకు ప్రతి రోజు ఉదయం 5-6 గంటలకు సాయంత్రం 7నుండి 8 గంటల వరకు ప్రతిరోజు నాగేశ్వరావు బస్తీ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా కులము మతము అభిప్రాయాలు లేకుండా ఈ యొక్క శిక్షణ ఇవ్వబడుతుంది. ఆసక్తి ఉన్నవాళు ఈ యొక్క నిత్య సాధనకు సమయానికి యోగకు తగినట్టుగా దుస్తులు నీళ్ల బాటలు కాపీ పెన్ను మీ యొక్క యోగ బెడ్ షీట్ మ్యాట్ తో ( జంపకనా ఉంటుంది) రాగలరు ఒక గంట యోగఆరోగ్యవంతమైన వందేళ్ల జీవితం,ఒక గంట యోగ వందల రోగాల నివారణకు మార్గం మన ఆరోగ్యం మనపై కుటుంబానికి అభివృద్ధి కి ఆధారపడి ఉంది.

## జర్నలిస్టు ముసుగులో హత్యకు యత్నం


**- నర్సయ్య హత్య - ప్రధాన నిందితుడి అరెస్టు -రిమాండ్**

**- వేములవాడ ఇంచార్జి డిఎస్పీ : నాగేంద్రచారి**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం గ్రామ పరిధిలో చోటు చేసుకున్న మాజీ పీపుల్స్ వార్ గ్రూప్ దళ కమాండర్ బల్లెపు నర్సయ్య ఏ సిద్దయ్య ఏ బాపిరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు జక్కుల సంతోష్‌ను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ ఇంచార్జి డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా,తంగళ్లపల్లి మండలం,గండిలచ్చపేట్ గ్రామానికి చెందిన బల్లెపు నర్సయ్య గతంలో పీపుల్స్ వార్ గ్రూప్‌లో దళ కమాండర్‌గా వ్యవహరించినట్లు తెలిపారు. 1999 సంవత్సరంలో వీర్నపల్లి బస్టాండ్ వద్ద నర్సయ్య సహా దళ సభ్యులు వీర్నపల్లికి చెందిన అంజయ్యను పోలీస్ ఇన్ఫార్మర్‌గా భావించి కాల్చి చంపిన ఘటనలో అప్పట్లో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు.ఆ ఘటనలో మృతిచెందిన అంజయ్య కుమారుడు జక్కుల సంతోష్ తన తండ్రి హత్యపై తీవ్ర కక్ష పెంచుకున్నాడన్నాడు. ఇటీవల కాలంలో బల్లెపు నర్సయ్య ఒక యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ చూసిన సంతోష్ మరింత ద్వేషం పెంచుకొని,రిపోర్టర్‌గా పరిచయం పెంచుకుని గత మూడు నెలలుగా ఇంటర్వ్యూ చేస్తున్నట్టు నమ్మించాడు. ఇంటర్వ్యూ కోసం అగ్రహారం గ్రామానికి రావాలని కోరడంతో, నవంబర్ 27న మధ్యాహ్న సమయంలో ఇద్దరూ అగ్రహారానికి చేరుకున్నారు.ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం, అగ్రహారం ప్రాంతంలో ఒంటరిగా ఉన్న సమయంలో రాళ్లతో దాడి చేసి బల్లెపు నర్సయ్యను అక్కడికక్కడే హతమార్చినట్లు డిఎస్పీ వివరించారు.ఈ ఘటనపై వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విచారణ చేపట్టి ప్రధాన నిందితుడు జక్కుల సంతోష్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సీఐ వీరప్రసాద్, ఎస్సై రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బందిని డిఎస్పీ నాగేంద్రచారి అభినందించారు.

# నవయుగ వైతాళికుడు గురజాడ



దేశమంటే మట్టి కాదోయ్? దేశమంటే మనుషులోయ్?.. అని దేశాన్ని మట్టితో కాకుండా మనుషులతో పోల్చిన మహాకవి గురజాడ. వాడక భాష వ్యాప్తికి, సమాజ సంస్కరణలకు రచనలు చేసిన అభ్యుదయ కవితా పితామహుడుగా బిరుదు పొందిన వ్యక్తి గురజాడ వెంకట అప్పారావు. ఈయన విశాఖపట్నం జిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామంలో 1862 సెప్టెంబర్ 21 అప్పారావు జన్మించాడు. తండ్రి వెంకట రామదాసు, తల్లి కౌసల్యమ్మ. ఈయన 'ప్రాచీనత', 'ఆధునికత' సంధియుగంలో జన్మించాడు. తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి.నేటికి ఆయన చేసిన రచనలు ప్రజల మన్ననలను పొందుతున్నాయి. ప్రజలందరికీ అర్థమయ్యే భాషలో రచనలు చేసిన కవి. గురజాడ రచించిన కన్యాశుల్కము నాటకానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో ఆయన సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదల్కెన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. నవయుగ వైతాళికుడు, అభ్యుదయ కవితా పితామహుడు. ఉపాధ్యాయుడిగానూ, డిప్యూటీ కలెక్టర్ ఆఫీసులో హెడ్‌క్లర్కుగానూ, విజయనగరం రాజు ఆస్థానంలోనూ, అధ్యాపకుడిగానూ పనిచేసిన గురజాడ%-% తొలుత ఆంగ్లంలో రాసినప్పటికీ, తర్వాత తెలుగులోకి మరలాడు. స్నేహితుడు గిడుగు రామ్మూర్తితో కలిసి వ్యావహారిక భాషోద్యమానికి నడుం బిగించాడు. విజయనగర కేంద్రంగా జరిగే 'కన్యాశుల్కము' నాటకంలో అక్కడి యాస భాషను ప్రవేశపెట్టాడు. పెద్ద కుటుంబాలనుంచి వచ్చినవారే నాయికానాయకులుగా సాహిత్యాన్ని ఆక్రమించుకుంటున్న కాలంలో వేశ్య మధురవాణిని నాయికను చేశాడు. వేశ్యావృత్తిని నిర్మూలించాలంటే, ముందుగా వేశ్యలను కూడా మనుషులుగా చూడటం అవసరమన్నాడు. గురజాడ. 20వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయి గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం జరిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో పోరాడారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ అప్పారావు మరణించారు.



**గురజాడ జయంతి సందర్భంగా రాసిన వ్యాసం**
**అమీనా కలందర్**
**కవిరత్న, సీనియర్? జర్నలిస్టు**

### బూరుగుపల్లి గ్రామాభివృద్ధే లక్ష్యంగా

## పెంచాల సౌమ్య

**- మహేష్ దంపతులు సర్పంచ్ బరిలో**

**- బూరుగుపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం**

**- సర్పంచ్ అభ్యర్థి : పెంచాల సౌమ్య- మహేష్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెంచాల సౌమ్య ?- మహేష్ సర్పంచ్‌గా పోటీ చేస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు తమకు ఓటు వేసి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత కొన్నేళ్లుగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పారిశుద్ధ్యంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములుగా తమ సేవలు అందిస్తున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి బూరుగుపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలిపించాలని పెంచాల సౌమ్య - మహేష్ దంపతులు గ్రామ ప్రజలను కోరారు.సర్పంచ్‌గా గెలిపించినట్లైతే గ్రామంలో నిరంతర మంచినీటి సరఫరా, గ్రామ గ్రంథాలయం ఏర్పాటు, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ,గ్రామంలోని వీధుల్లోని రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడం,ఉచిత మినరల్ వాటర్ సౌకర్యం కల్పించడం,అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## నామినేషన్ల ప్రక్రియ కొరకు సర్వం సిద్ధం




**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని 22 గ్రామపంచాయతీల కు సర్పంచ్,వార్డ్ మెంబర్ల నామినేషన్ల స్వీకరణకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు నామినేషన్లు తీసుకోబడతాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నేటి నుండి రెండవ దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ 7 నామినేషన్ సెంటర్లు ఉన్నాయి 22 గ్రామ పంచాయతీలకు సర్పంచ్,వార్డ్ మెంబర్లు ల నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని 14వ తేదీ పోలింగ్ ఉంటుంది.

పోటీ చేసే అభ్యర్థులు వారి గ్రామాలకు సంబంధించిన ధర్పల్లి, రామడుగు, దుబ్బాక, హొనాజీపేట్ , సీతయ్ పేట్, దమ్మన్నపేట్, గోవింద్ పల్లి నామినేషన్లు స్వీకరిస్తారు ఎవరెవరు ఏ సెంటర్ కు వెళ్లి నామినేషన్ వేయాలో వివరాలు ఎమ్మార్వో కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది. ఇంకా గ్రామాల గ్రూపులలో పెట్టడం జరిగింది. నామినేషన్ వేసే వ్యక్తుల ఆధార్ కార్డు, ఎలక్షన్ కార్డు, జిపి నుంచి నో డ్యూ తీసుకోవాలి,అధికారులు సూచించిన పత్రాలను సమర్పించి నామినేషన్లు వేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా రెండవ విడత ఎన్నికలు జరుగుతున్నాయి .నామినేషన్ రేపు ఎల్లుండి, మూడో తారీకు స్క్రూటీని జరుగుతది. సాయంత్రం లిస్టు ప్రకటించడం ఎవరైనా అభ్యర్థి విడ్రా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండవ విడత 14వ తేదీ ఎన్నికలు జరుగుతాయి, అదే రోజు సర్పంచ్ ఎన్నిక ప్రకటించి వార్డ్ మెంబర్ల ఫలితాలు ప్రకటించి ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా అదే రోజు జరుగుతుంది, ఈ ఎన్నికలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామాల అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం

- కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీల హామీలు నమ్మొద్దు
- ప్రతి గ్రామంలో అభివృద్ధి లక్ష్యంగా - కేంద్రమంత్రి బండి నిధుల మంజూరు పై గోపి ప్రశంసలు
- గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీ అభ్యర్థులనే గెలిపించాలి
- బీజేపీ జిల్లాధ్యక్షులు : రెడ్డవేని గోపి పిలుపు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డవేణి గోపి హాజరయ్యారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేముందు ప్రతి ఒక్కరూ ఒక్క క్షణం ఆలోచించాలని కోరారు. "పంచాయతీ ఎన్నికలు గ్రామ అభివృద్ధికే. గ్రామానికి నిధులు రావాలంటే వాటిని తెచ్చే సత్తా ఉన్న పార్టీ, నిరంతరం పోరాడే నాయకుడు కావాలి" అని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులన్నీ కేంద్రం నుంచే వస్తున్నాయని స్పష్టం చేశారు. ఉజ్వల వంట గ్యాస్ కనెక్షన్లు, రేషన్ బియ్యం, గ్రామీణ రోడ్లు, వీధి దీపాలు, అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పనిఅన్నీ కేంద్ర నిధులతోనే సాధ్యమైందన్నారు. ఉపాధిహామీ నిధుల (నరేగా) ద్వారా అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాలు, కందకాల తవ్వకాల వంటి పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సెంట్రల్ రోడ్డు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్)నిధులతో మండలాల మధ్య రోడ్ల విస్తరణకు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే (పీఎంజిఎస్వై) ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయని, మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పోషకాహారం, పశువులకు టీకాలుఅన్నీ కేంద్ర నిధులతోనే అందుతున్నాయన్నారు. ఎంపీ ల్యాడ్స్, సీఎస్సార్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీలు నిర్మించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌళిక వసతులు కల్పించామని వివరించారు. 10వ తరగతి విద్యార్థులకు బ్రాండెడ్ సైకిళు ,పరీక్ష ఫీజుల భారం తొలగింపుతోపాటు ఆధునిక వైద్య పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రులకు అందించామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామాలకు నయాపైస కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ హామీలూ అమలుకాలేదని, గ్రామాల్లో బిల్లులు రాక సర్పంచులు ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రజల కళ్ల ముందు ఉన్నాయన్నారు.బీజేపీ మాట ఇస్తే తప్పదని, ఈ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ మద్దతు సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిస్తే గ్రామానికి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు అందిస్తామని హామీని పునరుద్ఘాటించారు. "గ్రామం%-%రాష్ట్రం%-%దేశం బాగుండాలంటే సరైన నిర్ణయం తీసుకోవాలి. బీజేపీ మద్దతు అభ్యర్థులకే ఓటేసి గెలిపించండిబీ అభివృద్ధి బాధ్యత మేమే తీసుకుంటాం" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం, మండల ఇన్‌చార్జ్ దుబాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి, బొంగోని అశోక్ గౌడ్,జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, కొండమ్ శ్రీనివాస్ రెడ్డి, పాలోజు రాజేంద్ర ప్రసాద్, సుంకపాక ప్రభు, సారంపల్లి రాజు, అమీరిశెట్టి గంగయ్య, స్వామి కుమార్,సూదుల సాయికుమార్, రమేష్, ధర్మేంద్ర, వినోద్, అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు

కంటేశ్వర్ ( నిజామాబాద్ ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘంనూతన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు.అందరూ ఐకమత్యంగా ఉంటూ, సమష్టి నిర్ణయం ద్వారా సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అది ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. అందుకు భిన్నంగా డబ్బుల ప్రలోభాలు చూపి, భయ భ్రాంతులకు గురి చేసి బలవంతంగా ఏకగ్రీవాలు చేయించే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించమని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల వ్యవస్థకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు అని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని అన్నారు. ఈ తరహా సంప్రదాయానికి చరమగీతం పాడుతూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాల విషయంలో నూతన నియమ నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.ఏకగ్రీవ ఎన్నిక అని నిర్ధారణ చేయడానికి ముందు 'తప్పనిసరి ధృవీకరణ' విధానాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ఏకగ్రీవాల వెనుక ఎలాంటి అంశాలు దాగి ఉన్నాయి అన్నది పరిశీలించేందుకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పోటీలో మిగిలి ఉన్న ఏకైక అభ్యర్థితో పాటు, పోటీ నుంచి తప్పుకున్న అభ్యర్థుల నుంచి లిఖిత పూర్వకంగా డిక్లరేషన్ తీసుకోంటామని పేర్కొన్నారు. వాటిని జిల్లా ఎన్నికల అథారిటీ క్షుణ్ణంగా పరిశీలించి, సమష్టి నిర్ణయంతో ఏకగ్రీవం అయ్యిందని నిర్ధారణ చేసుకుని నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తారని వివరించారు. ఆ తరువాతే ఏకగ్రీవ ఎన్నిక ఫలితాన్ని ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ క్రమంలో ఎక్కడైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఏకగ్రీవం చేసినట్లు నిర్ధారణ జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి**



**ఉప్పల్( ప్రశ్న న్యూస్ )** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ( టీయూడబ్ల్యూజే) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డి అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ రామంతపూర్ లో జర్నలిస్టులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే జర్నలిస్టులకు ఎలాంటి సదుపాయాలు కలగడం లేదన్నారు. అక్రిడేషన్ కార్డుల విడుదలపై జాప్యం చేయడం తగదన్నారు. ఆరోగ్య స్కీం, ఇండ్లపట్టాల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. మధ్యతరగతి చెందిన కుటుంబాలకు చెందినవారే జర్నలిజంలో ఎక్కువగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డిసెంబర్ 3న చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే మేడ్చల్ జిల్లా హెల్త్ కమిటీ కన్వీనర్ కొలనుపాక చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్ల మహేందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు సురేష్ ధూపాటి, వేముల తిరుపతిరెడ్డి, కె. నరోత్తం రెడ్డి, ఏం.అశోక్, యాదగిరి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్టాలిన్, నరేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో టీడీపీ పార్టీ పూర్వ వైభవం

# మరిచిపోయారా.?

- కార్యకర్తలు ఉన్నారు, నాయకత్వం ఎక్కడ.?
- తెలంగాణ రాష్ట్ర కేడర్ పై చంద్రబాబుకు నిర్లక్ష్యం ఎందుకు.?
- ఒక్కసారి దృష్టి పెడితే తెలంగాణలో టిడిపి జయ కేతనం తప్పదా
- ఆంధ్ర పార్టీ అని రాజకీయం చేసి సెంటిమెంట్ తో కావాలని తొక్కేశారు
- జాతీయ పార్టీని చేశారు, ఆంధ్రకే పరిమితమయ్యారు తెలంగాణలో సంగతి ఏమిటి.?
- చంద్రబాబు లాంటి నాయకత్వం కావాలని లక్షల్లో ఎదురుచూస్తున్న తెలంగాణ యువతరం






**(ఆర్ కె ప్రశ్న న్యూస్ బ్యూరో)**

జాతీయ ఆశయాలతో ఎదిగిన తెలుగుదేశం పార్టీ ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి ప్రభుత్వాన్ని దిగ్విజయంగా నడిపింది. కానీ రాష్ట్ర విభజన తరువాత తెలంగాణలో ఆ పార్టీ ప్రయాణం ప్రశ్నార్థకంగా మారింది. టిడిపి పార్టీ తెలంగాణలో ఉంటే మనుగడ సాగదని ఇక్కడ ఉన్న స్థానిక పార్టీలో ఆంధ్ర సెంటిమెంటుతో టిడిపిని తొక్కేశారు. తెలంగాణలో ఇప్పటికి నాయకులు, కార్యకర్తలు ఉన్నా దిశానిర్దేశం కనిపించని పరిస్థితి పార్టీ భవితవ్యంపై అనేక సందేహాలకు తావిస్తోంది. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తెలంగాణలో ఉన్న టిడిపి పార్టీ పై దృష్టి సాధించకపోవడంతో పార్టీ పూర్తిగా కనుమరుగవుతోంది. అయిన చాలామంది యువకులు పార్టీని నడిపించడానికి సిద్ధంగా ఉన్నారు కానీ వారిని నమ్మి చంద్రబాబు నాయుడు పార్టీ పదవులు ఇవ్వకపోవడంతో వెనకడుగు వేస్తున్నారు, ఇటీవల చాలా పార్టీలు పుట్టుకొచ్చాయి అందులో కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి, తీన్మార్ మల్లన్న ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలు ఉన్న టిడిపికి ఉన్న క్రేజ్ ఏ పార్టీకి లేదు, ఇప్పటికిప్పుడు టిడిపి పార్టీ రంగంలోకి దిగితే తెలంగాణ రాజకీయాలే మారిపోతాయి అన్నది బహిరంగ రహస్యం అయినా పార్టీ అభివృద్ధికి జాతీయ నాయకుడు ప్రధాన కార్యదర్శి మౌనం వహించడం విడ్డూరంగా మారింది.

### జాతీయ పార్టీగా ప్రకటించి.. ఆంధ్ర రాష్ట్రానికి పరిమితమైపోయిన రాజకీయాలు

టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జాతీయ స్థాయిలో టిడిపి పాత్రపై పలుమార్లు మాట్లాడారు. అయితే ఆచరణలో పార్టీ ఆంధ్రప్రదేశ్ కే పరిమితమైందన్న విమర్శలు బలంగా ఉన్నాయి. విభజన తర్వాత తెలంగాణలో సరైన రాజకీయ ప్రణాళిక లేకుండా పార్టీని వదిలేయడమే దీనికి కారణమన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు పదవులు అనుభవించిన నాయకులు స్వార్థం కోసం పార్టీని వదిలి వెళ్లిపోయారు.

### కార్యకర్తలే బలం.. కానీ తెలంగాణాలో నాయకత్వపు లోటు

తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటికీ టిడిపికి నిబద్ధమైన కార్యకర్తలు ఉన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ భావజాలాన్ని మోసుకెళ్తున్న అనేక మంది కనిపిస్తారు. కానీ వారిని సమన్వయం చేసే స్పష్టమైన నాయకత్వం మాత్రం కనిపించడం లేదు. "కార్యకర్తలు ఉండి కూడా నాయకులు లేని పార్టీ"గా మిగిలిపోవడమే టిడిపికి అతి పెద్ద శాపంగా మారింది. సరైన నాయకులు ఉన్న చంద్రబాబు నాయుడు దృష్టిలో వాళ్ళు లేకపోవడంతో పార్టీ పగ్గాలు అప్పగించడానికి వెనుకడుగు వేస్తున్నారు. గతంలో ఇద్దరు ముగ్గురికి ఇచ్చిన వాళ్ళు వాళ్ళ స్వార్థం కోసం ఇతర పార్టీలలోకి వెళ్లారు.

### చిత్తశుద్ధి లేదా నిర్లక్ష్యమా.?

తెలంగాణలో టిడిపి అభివృద్ధిపై పార్టీ పెద్దలకు నిజమైన చిత్తశుద్ధి ఉందా.? అన్న ప్రశ్న కార్యకర్తల్లో దాగిన అసంతృప్తికి ప్రతిబింబం. రాష్ట్ర స్థాయి కమిటీలు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల నియామకయఈ మూడింటిలో ఏదీ సక్రమంగా లేకపోవడం వల్ల పార్టీ వ్యవస్థాగతంగా ముందుకెళ్లలేకపోతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. వీటిపై దృష్టి సాధిస్తే టిడిపి మళ్లీ ఇక్కడ ఊపులోకి రావడం తథ్యం.

### స్థానిక పార్టీల ఊపు.. వెనుకడుగు ఎందుకు.?

తెలుగు రాష్ట్రాల్లో స్థానిక పార్టీలకు ప్రజాదరణ చాలా పెరుగుతోంది. అలాంటి వేళ టిడిపి కూడా సమయోచిత నిర్ణయాలు తీసుకొని, తెలంగాణలో స్థానిక సమస్యలపై పోరాటం చేస్తే ప్రజలలోకి వెళ్లే అవకాశాలు లేకపోలేవు. కానీ పార్టీ అధ్యక్షుల నిర్ణయాల్లో తటస్థత కనిపించడం, ఉద్యమాత్మక రాజకీయాల లోపంయఇవన్నీ వెనుకడుగు వేయడానికి కారణాలుగా మారుతున్నాయి. ప్రజల సమస్యలపై పోరాడిన ఏ పార్టీని ప్రజలు మర్చిపోలేదు కానీ కొంతమంది స్వార్థ నాయకుల వల్ల పార్టీల మనుగడ ముందుకు పోవడం లేదు.

### యువత సిద్ధమే.. సరైన దిశ మాత్రమే అవసరం

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే టిడిపి పుంజుకుంటే చేరేందుకు సిద్ధంగా ఉన్న యువత పెద్ద సంఖ్యలో ఉంది. ఉద్యోగాలు, విద్య, రైతు సంక్షేమం, పట్టణ మౌళిక సదుపాయాలు వంటి అంశాలపై స్పష్టమైన అజెండాతో ముందుకొస్తే యువత మళ్లీ టిడిపి వైపు ఆకర్షితమయ్యే అవకాశముంది. కానీ రాష్ట్ర స్థాయిలో బలమైన నాయకుడు లేకపోవడం ఆ అవకాశాలను దూరం చేస్తోంది. పార్టీని అలా ఖాళీగా వదిలేసే బదులు కొంతమంది యువకులను గుర్తించి పార్టీ బాధ్యతలు వాళ్లకు అప్పగిస్తే పార్టీని ముందుకు తీసుకు వెళ్లడంతో పాటు ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటారు, మరి అధ్యక్షులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు.

### ప్రత్యేక దృష్టి పెడితే జయకేతనం సాధ్యమే..

టీడీపీ యువనేత నారా లోకేష్ తెలంగాణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, క్షేత్రస్థాయి పర్యటనలు, క్యాడర్‌తో నిరంతర సంప్రదింపులు, సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెడితే పరిస్థితి మారే అవకాశం కచ్చితంగా ఉంది. రాష్ట్రానికి పూర్తిస్థాయి అధ్యక్షుడిని నియమించి, నిర్ణయాధికారం ఇచ్చి పని చేయిస్తే పార్టీకి మళ్లీ ఊపొస్తుందన్నది కార్యకర్తల నమ్మకం. మరి దీనిపై కచ్చితంగా



చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దృష్టి సారించాలని కోరుకుందాం.

### అధ్యక్ష పదవి ఇవ్వండి.. ముందంజలో ఉంచుతాం

ఇక పార్టీ లోపల నుంచే కొత్త స్వరం వినిపిస్తోంది. నాకు అధ్యక్ష పదవి ఇవ్వండి. పార్టీని ముందంజలో ఉంచుతాం" అంటూ యువతరం ముందుకొస్తోంది. ఇది నిరాశ కాదు, బాధ్యత తీసుకునే సాహసం. ఈ శక్తికి అవకాశం ఇవ్వకపోతే, టిడిపి తెలంగాణలో పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

### మాకు బాధ్యత ఇవ్వండి పార్టీని ముందుకు తీసుకెళ్తాం..

తెలంగాణలో టిడిపి సమస్య కార్యకర్తల లోటు కాదు,నాయకత్వపు ఖాళీ. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుని, యువతకు బాధ్యతలు అప్పగించి, స్థానిక సమస్యలపై పోరాటం చేస్తే తెలంగాణలో పూర్వ వైభవం మరోసారి దక్కే అవకాశం ఉంది. లేకపోతే కార్యకర్తలున్న పార్టీగా మాత్రమే చరిత్రలో మిగిలిపోవాల్సి వస్తుందనే హెచ్చరికను పార్టీ నాయకత్వం ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిదని కార్యకర్తలు ఆశిస్తున్నారు.

## బీఆర్ఎస్ దీక్షా దివస్‌పై

# మంత్రి సీతక్క విమర్శలు

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే నిర్వహించేవారన్న సీతక్క
- ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్
- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెబుతామన్న మంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ చేపట్టిన దీక్షా దివస్‌పై తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ నిర్వహించేవారని, అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు ఆ పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందని అన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిని అడ్డుకునే కుట్రతోనే బీఆర్ఎస్ దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతోందని ఆమె మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమేనని ఆమె ఆరోపించారు. ఆ పార్టీ దగ్గర ప్రస్తుతం అధికారం మాత్రమే లేదని, కానీ కోట్లాది రూపాయలు ఉన్నాయని ఆమె ఆరోపించారు. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటామని, లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని ఆమె విమర్శించారు. దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని ఆమె స్పష్టం చేశారు.

# కరూర్ తొక్కిసలాట..

## డిసెంబర్ 1 నుంచి సుప్రీంకోర్టు ప్యానెల్ ఇన్‌స్పెక్షన్





**న్యూ ఢిల్లీ (ప్రశ్న న్యూస్):** కరూర్ తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు ఈ ఇన్‌స్పెక్షన్ కొనసాగనుంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ఏర్పాటైన ఈ త్రిసభ్య ప్యానెల్.. సీబీఐ దర్యాప్తు ను సమగ్రంగా పర్యవేక్షించనుంది.ఘటనపై కరూర్ జిల్లా అధికారులను అణువణువూ ఆరా తీయనుంది. తొక్కిసలాట సమయంలో ఏ నిమిషంలో ఏం జరిగిందనే వివరాలను రాబట్టి మ్యాపింగ్ చేయనుంది. స్థానిక అధికార యంత్రాంగం నుంచి వివరాలను రాబట్టడం కోసం సుప్రీంకోర్టు ప్యానెల్ ఇప్పటికే ప్రశ్నావళిని కూడా సిద్ధం చేసి పెట్టుకుంది.కాగా, గత నెల 12న ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ చీఫ్ విజయ్ కరూర్‌లో నిర్వహించిన ర్యాలీకి జనం అంచనాలకు మించి హాజరుకావడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ తొక్కిసలాటలో మొత్తం 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు.

# సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ టూర్

## – 6 రోజుల పాటు 6జిల్లాల పర్యటనలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రజా పాలన రెండేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ మొదటి వారంలో పలు జిల్లాలలో పర్యటించనున్నారు. ప్రజాపాలన వారోత్సవాల పేరుతో జిల్లాల వారీగా సక్సెస్ టూర్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆరు రోజుల షెడ్యూల్ ఖరారు అయ్యింది. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ నుంచి డిసెంబర్ 6న నల్గొండ జిల్లా దేవరకొండ వరకు షెడ్యూల్ విడుదల అయ్యింది. ఈ ప్రాంతాలలో భారీ బహిరంగ సభలను సైతం ఏర్పాటు చేయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం.

ఈ సక్సెస్ టూర్‌లో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడంతోపాటు సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. మరోవైపు డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న ప్రతిష్టాత్మక 'గ్లోబల్ సమిట్'కు ముందే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకున్న సానుకూలతను చాటిచెప్పేలా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగనుంది. భారీ బహిరంగ సభలు నిర్వహించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.డిసెంబర్ 1 నుంచి 6 వరకు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. డిసెంబర్ 7న ఒక్కరోజు విరామం తీసుకుని డిసెంబర్ 8 నుంచి హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమిట్‌కు హాజరవుతారు.

### డిసెంబర్ 1 నుంచి 6 వరకు పర్యటనలు

ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు జిల్లాలలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించనున్నారు.మక్తల్‌లో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్'కు భూమి పూజ చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే డిసెంబర్ 2న కొత్తగూడెంలో పర్యటించనున్నారు. అక్కడ 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ'ని ప్రారంభించనున్నారు. 3న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సీఎం పర్యటన ఉంటుంది. కొత్త ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు, హెచ్ఏఎం పద్ధ తిలో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపనలు, పలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు.అలాగే డిసెంబర్ 4న ఆదిలాబాద్‌లో, 5న వరంగల్ జిల్లా నర్సంపేట టౌన్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుంది. చివరిగా డిసెంబర్ 6న నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తారు. ఫ్లోరైడ్ రహిత నల్గొండలో పట్టణ తాగునీటి సరఫరా, ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల పురోగతిని ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ద్వారా తెలియజేయనున్నారు.

### అర్బన్ ప్రాంతాలలోనే బహిరంగ సభలు

ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉంది. గ్రామీణ ప్రాంతాలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించేందుకు అనుమతులు ఉండవు. ఈ నేపథ్యంలో కోడ్ ప్రభావం లేని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పట్టణ కేంద్రాలను వేదికగా చేసుకుని ఈ పర్యటనలు చేపట్టనుంది. ఈ క్రమంలో ఎన్నికలు లేని మున్సిపాలిటీల ద్వారానే ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల లబ్ధిని గణాంకాలతో సహా ప్రజలకు ఈ టూర్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు.ఈ బహిరంగ సభలలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఖచ్చితంగా పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ నాయకతవం అంతా ఒకే వేదిక పంచుకోవడం ద్వారా ఐక్యతను చాటడంతోపాటు కేడర్‌లో కొత్త జోష్ నింపే అవకాశం ఉంది.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన, సీఎం సభలు

డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్
డిసెంబర్ 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం
డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్
డిసెంబర్ 4న ఆదిలాబాద్
డిసెంబర్ 5న నర్సంపేట
డిసెంబర్ 6న నల్గొండ జిల్లా దేవరకొండ

### హుస్నాబాద్ సభకు భారీ ఏర్పాట్లు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 3 న హుస్నాబాద్ పట్టణంలో పర్యటించనున్నారు.ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా షెడ్యూల్ విడుదల కావడంతో డిసెంబర్ 3న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటన ఉంటుందని తెలిపింది. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలుస్తోంది.ఇంజనీరింగ్ కాలేజీ, వెటర్నరీ ఆస్పత్రి భవన నిర్మాణం, హుస్నాబాద్ – అక్కన్నపేట మధ్య నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, తోటపల్లిలో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు, సర్వాయి పాపన్న గుట్టల అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి కోసం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటనలో భాగంగా పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ట్రాక్టర్లతో చదును చేపిస్తూ ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరైన స్థలంలోనే ఈ సభను కూడా ఏర్పాటు చేయనున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588